# ఐఏఎస్ ఇంతియాజ్‌కు కర్నూల్ పార్లమెంట్ టికెట్

కర్నూలు:కర్నూలు పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ కు ఖరారైంది. ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇంతియాజ్ సొంతూరు కోడుమూరు. ఇంతియాజ్ ఇవాళ తన ఉద్యోగానికి రాజీనామా చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. సెర్ప్ సీఈఓగా, సీసీఎల్ ఏ సెక్రటరీ గా, మైనార్టీ వెల్ఫేర్ సీఈఓ గా ఇంతియాజ్ అహ్మద్ పని చేస్తున్నారు. ఆయన నేడు తన పదవికి రాజీనామా చేసి వైసీపీ లో చేరే అవకాశం ఉంది. కర్నూల్ పార్లమెంట్ వైసీపీ టికెట్ కేటాయింపులు రోజుకో మలుపు.. అయోమయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :14 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 29-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## పారిస్ ప్రతిపాదనలపై హమాస్ అధ్యయనం



గాజా : గాజాలో కాల్పుల విరమణ, బందీల మార్పిడి ఒప్పందం కోసం పారిస్‌లో చర్చల సందర్భంగా ఇజ్రాయిల్, అమెరికా, ఖతార్, ఈజిప్ట్‌లు చేసిన ప్రతి పాదనలపై హమాస్ అధ్యయనం చేస్తోంది. ఇంకా అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు వెలువడలేదు. వారం రోజుల్లో కాల్పులకు విరమణ ఉంటుందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ సూచనప్రాయంగా చెప్పారు. ఆరు వారాల పాటు కాల్పుల విరమణ జరగాలని, ఈ కాలంలో హమాస్ అదుపులో వున్న 40మంది బందీలను విడుదల చేయడానికి అనుమతించాలని, ప్రతిగా ఇజ్రాయిల్ జైళ్లలో దాదాపు 400 మంది పాలస్తీనియన్లను విడుదల చేయాలని డిమాండ్లు ఈ ప్రతిపాదనలో ఉన్నాయి. ఖైదీల్లో మహిళలు, పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు కూడా ఉన్నారు. రోజుకు 8 గంటల పాటు ఇజ్రాయిల్ మిలటరీ వైమానిక నిఘాను నిలిపివేయాలన్న ప్రతిపాదన కూడా ఇందులో వుంది. అదే సమయంలో గాజాలోకి పంపే మానవతా సాయం పెరగాలని, రోజుకు 500 ట్రక్కుల సాయాన్ని అనుమతించాల్సి వుందని మీడియా వార్తలు కనిపిస్తున్నాయి. యుద్ధ భయంతో చెల్లాచెదురై ఇతర ప్రాంతాలకు శరణార్థులుగా వెళ్లిపోయిన పాలస్తీనియన్లందరూ తిరిగి తమ నివాసాలకు వచ్చేందుకు అనుమతించాలని హమాస్ డిమాండ్ చేస్తోంది. ఖతార్ రాజధాని దోహాలో ఇజ్రాయిల్, హమాస్ ప్రతినిధి బృందాలు ప్రత్యక్షంగా చర్చలు జరుపుతున్నారు. మార్చి 10లోగా అంటే రంజాన్ మాసం ప్రారంభం కావడానికి ముందేకాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని మధ్యవర్తులు ప్రకటించారు. ఇజ్రాయిల్, హమాస్ మధ్య మార్చి 4వ తేదీ కల్లా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరే అవకాశం వుందని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. న్యూయార్క్ పర్యటన సందర్భంగా బైడెన్ మీడియాతో మాట్లాడుతూ, బందీలను విడిపించుకునేందుకు, గాజాకు మానవతా సాయం అందేలా చూసేందుకు ఈ ఒప్పందం వెసులుబాటు కల్పిస్తోంది. ఇదేదో ఘనకార్యం సాధించినట్లుగా సంబంధిం చి వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నా రు. ఇటువంటి కొన్ని వీడియో క్లిప్‌లను దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. ఇజ్రా యిల్‌ను యుద్ధ నేరస్థ దేశంగా ప్రకటించాలని కోరింది. తన తండ్రి తనకు 15ఏళ్ల క్రితం కొనిపెట్టిన గిటార్‌ను వాయిస్తూ ఒక సైనికుడు చేసిన ట్యాక్ వీడియోను చూసి నవంబరులో పాలస్తీనియన్ గాయకుడు హమదా నస్రల్లా దిగ్భ్రాంతికి తీవ్ర రూపం ఇచ్చారు.

## నిర్దేశిత లక్ష్యం మేరకు పన్ను వసూలు చేయాలి..

హైదరాబాద్, పన్ను వసూళ్లలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అన్ని శాఖలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖ పన్ను వసూళ్లపై అంబేడ్కర్ సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్ను లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఎందుకు ఉందని అధికారులను ప్రశ్నించారు సీఎం. కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకుపైగా చెల్లించలేదని, దాని గడువు ముగియడంతో ఆ నిధులు రాకపోవడంతో రాబడిలో వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్.. రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మద్యం సరఫరా, విక్రయాలకు సంబంధించిన లెక్కల్లో తేడాలు ఉంటున్నాయని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి డిస్టలరీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలని, బాటిల్ ట్రాకింగ్ సిస్టం ఉండాలని, మద్యం సరఫరా వాహనాలు వే బిల్లులు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తో పాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష సందర్భంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ శ్రీదేవి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రేవంత్ రెడ్డి ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదని, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను



వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులపై కంకర కుప్పలుగా పోసి విక్రయిస్తున్నారని, అలా కాకుండా నగరంలో వివిధ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాలను అందుకు వినియోగించాలని పేర్కొన్నారు. సుక విక్రయాలపై సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వే బిల్లులతో పాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్ ఉండాలని, అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకుగానూ పలు గనులపై గతంలో జరిమానాలు విధించారని, కేసులు నమోదు చేశారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విధించిన జరిమానాలను వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. గతంలో జరిమానాలు విధించి తర్వాత వాటిని తగ్గించారని, అందుకు కారణాలు ఏమిటో తెలియజేయాలని, దానిపై నివేదిక సమర్పించాలని అధికారులకు తెలిపారు. టీఎస్ ఎండీసీతో పాటు గనుల శాఖలో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి తిష్ట వేశారని, కొందరిపై ఆరోపణలున్నాయని, వారిని వెంటనే బదిలీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ ఏపీ నేతలకు రాజ్‌నాథ్ ఇచ్చిన సందేశం ఏమిటి ?



అమరావతి,మంత్రి రక్షణ రాజ్ నాథ్ సింగ్ ఏపీకి వచ్చారు. పలు చోట్ల పార్టీ నేతల సమావేశాల్లో ఉంటుంది. అయితే ఆయన పొత్తులపై కానీ.. మరో అంశంలో కానీ ఎలాంటి సందేశం ఇవ్వలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. కానీ కొన్ని విషయాల్లో పార్టీ స్టాండ్ గురించి గట్టిగా చెప్పే ప్రయత్నం చేశారు. ఏపీ రాజధాని అమరావతి అని స్పష్టం చేశారు. విజయవాడలో మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, బాపట్ల లోక్‌సభ నియోజకవర్గాల బీజేపీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పార్టీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌కు ఉన్నారు. ఏపీకి రాజధాని ఏదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని కొందరు నేతలు సమావేశంలో లేవనెత్తారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ మాట్లాడుతూ.. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టమైన సమాచారం ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ కూడా అమరావతినే ఏకైక రాజధానిగా తీసుకుందని, ఈ విషయంలో ఎలాంటి చర్చ లేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని రాజ్ నాథ్ దీమా వ్యక్తం చేశారు. తనకున్న 40 ఏళ్ల రాజకీయ అనుభంతో ఈ విషయం చెబుతున్నానని అన్నారు. ఆంధ్రాలో గతంలో కంటే తమకు ఓటు బ్యాంకు పెరిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఇబ్బందులున్నా పోరాటాల ద్వారానే ప్రజల్లో నిలుస్తామని పేర్కొన్నారు. అంతకుముందు రాజ్ నాథ్ సింగ్ విశాఖపట్నంలో క్లాస్టర్ ప్రవాస్ యోజనలో భాగంగా జరిగిన మేధావుల సందర్భంగా. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని రాజ్‌నాథ్ సింగ్.. మోదీ, కేంద్ర ప్రభుత్వం పథకాల వల్ల ఏపీలో బీజేపీకి ప్రజాదరణ బాగా పెరుగుతుందని చెప్పారు. బీజేపీ మతతత్వ పార్టీ కాదని నిఖార్సైన సెక్యులర్ పార్టీ అని అన్నారు. ఈ పరిశీలన ప్రపంచం మొత్తం గుర్తించిందని చెప్పారు. బీజేపీని చూసి ఓర్వలేని వారు.. బీజేపీని ఉత్తర భారత పార్టీ అని ముద్రవేసే ప్రయత్నం సమాచారం. రాజ్ నాథ్ కు బీజేపీలో పెద్దగా ప్రాధాన్యత లేకపోవడంతో ఆయన టూర్ ను చాలా మంది సీరియస్ గా తీసుకోలేదు.

### వేట కుక్కల దాడిలో 100 గొర్రెలు మృతి..

సూర్యాపేట : వేట కుక్కల దాడిలో(వేట కుక్కలు) సుమారు 100 గొర్రెలు మృతి(గొర్రెలు చంపబడ్డాయి) చెందాయి. ఈ విషాదకర సంఘటన సూర్యాపేట (సూర్యాపేట) జిల్లా తుంగతుర్తి మండలం తూర్పుగూడెంలో(తూర్పు గుడెం) చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దాయం రవీందర్ గొర్రెలను పెంచుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.

## మగాడివైతే ఒక్కసీటు గెలిపించుకో..

హైదరాబాద్,గడిచిన కొద్దిరోజులుగా అదే పనిగా తనపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న ఘాటు విమర్శలకు వడ్డీతో సహా చెల్లించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మరికొద్ది రోజుల్లో వస్తున్న లోక్ ఎన్నికల సభకు సంబంధించి కేటీఆర్ కు మాస్ సవాలు విసిరారు ముఖ్యమంత్రి. 'నువ్వు మగాడివైతే ఒక్క సీటు గెలిపించుకో' అంటూ భారీ సవాలు విసిరారు. తాము ఎప్పుడు పోతామా అని నిరూపించుకున్న రేవంత్.. "నువ్వే కాదు.. మీ అయ్య కూడా ఈ కుర్చీని తాకలేదు. అల్లాటప్పాగా రాలేదు. కార్యకర్తల కష్టంతో వచ్చాం. రాష్ట్రాన్ని దోచుకున్న మీకు ప్రజలు బుద్ధి చెప్పారు. నువ్వు వస్తావా? మీ అయ్య వస్తాడా? మా కార్యకర్తలు చూసుకుంటారు బిడ్డా" అంటూ వార్నింగ్ ఇచ్చారు. చేవెళ్లలో నిర్వహించిన జనజాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "బీఆర్ఎస్ నేతలు పొద్దున లేస్తే చెత్తవాగుడు వాగుతూ.. ఈ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా? మేమెప్పుడూ కూర్చుంటామా? అని ఆలోచిస్తున్నారు. ఒక్కరేమో ఈ ప్రభుత్వం మూడు నెలలు ఉండదంటే.. మరో ఆరు నెలలు ఉండదంటారు. ఆ సన్నాసులకు చెప్పదలచుకున్నా. ఎవడైనా ఈ ప్రభుత్వం ఉండదని మాట్లాడితే మా కార్యకర్తలు పట్టుకొని చెట్టుకు కొడతారు" అంటూ తీవ్రంగా ఉంది. ఎన్నికల ముందు రేవంత్ ను ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించి ఉంటే మూడు స్థానాలు కూడా వచ్చేవి కావన్న మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు భారీ కౌంటర్ ఇచ్చారు రేవంత్. "ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి అని చెబితే కాంగ్రెస్ కు మూడు సీట్లు కూడా వచ్చేవి కావని ఓ సన్నాసోడు అంటున్నాడు. కేటీఆర్ కు ఈ రోజు ఈ వేదిక మీద నుంచి సవాల్ విసురుతున్నా. ఈ రోజు నేను సీఎం.. నేనే పీసీసీ అధ్యక్షుడిని. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నీకు చేతనైతే.. దమ్ముంటే.. నువ్వు మగాడివ నీ పార్టీకి ఒక్క సీటు గెలిపించి చూపించు. మేం అల్లాటప్పా గాళ్లం కాదు. కుర్చీ ఇనాం కింద వచ్చిందో.. అయ్య పేరుతో వచ్చిందో కాదు. నల్లమల్ల అడవి నుంచి తొక్కుకుంటూ నీలాంటి వాళ్ల నెత్తి మీద కాళ్లు పెట్టి మా కార్యకర్తలు



మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. ఇది మా కార్యకర్తల త్యాగం.. పోరాటాల ద్వారా వచ్చింది. వారు మమ్మల్ని భుజాల మీద మోసినంత కాలం నువ్వు.. నీ అయ్య మాత్రమే కాదు .. వాళ్ల దేవుడు కూడా ఈ కుర్చీని తాకలేరు" అంటూ నిప్పులు చెరిగారు. తాము సోషల్ మీడియా ఉంటే గెలిచేవాళ్లమని కేటీఆర్ అంటున్నాడని.. ఉన్న టీవీలన్నీ మీ చుట్టపోళ్లవే కదా? మాకేమైనా టీవీ ఉందా? పేపర్ ఉందా? సాయంత్రం సేద తీరటానికి జూబ్లీహిల్స్ లో సినిమా వాళ్ల గెస్ట్ హౌస్ లు ఉన్నాయా? అంటూ ఫైర్ అయ్యారు. కార్యకర్తలు కష్టపడి నిలబడి పోరాడితే తమకు అధికారం వచ్చిందన్న సీఎం రేవంత్.. "మీరు చేసే తప్పుడు పనులను మా కార్యకర్తలు సోషల్ మీడియాలో పెట్టారు. మాకు ఏ ట్యూబ్ అవసరం లేదు. చివరకు దివాళ తీసి యూట్యూబ్ ఛానల్ పెట్టుకుం టామన్నాడు. అలాగే కృష్ణానగర్ లో బ్రోకర్ దందా కూడా పెట్టుకో. రెండు కలిస్తే బాగా నడుస్తుంది. దోచుకుంటే ప్రజలు చెప్పుతో కొట్టారన్న విషయం ఇప్పటికి వారికి అర్థం కావట్లేదు. మీరు పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకు తింటే.. ప్రజలు కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చారు" మొత్తంగా తనపై ఇటీవల కాలంలో కేటీఆర్ చేస్తున్న విమర్శలకు రెట్టింపు స్థాయిలో ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారని చెప్పాలి.


## రాజీవ్ గాంధీ హత్య కేసు నిందితుడు మృతి!



న్యూఢిల్లీ, భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో నిందితుడిగా ఉన్న సుతేంద్ర రాజా అలియాస్ శాంతన్ (56) ఈ రోజు మరణించాడు. అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న ఆయన.. ఈ ఉదయం చెన్నైలోని "రాజీవ్ గాంధీ" గవర్న మెంట్ జనరల్ ఆసుపత్రిలో మరణించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో సుమారు 32 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించిన శాంతన్... 2022లో విడుదలయ్యాడు. రాజీవ్ గాంధీ హత్య కేసులో అరెస్టైన 32 ఏళ్ల తర్వాత 2022లో విడుదలైన శాంతన్... అప్పటి నుంచీ తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చి సెంట్రల్ జైలు క్యాంపస్‌లోని ప్రత్యేక శిబిరంలో ఉంచబడ్డాడు. ఈ చెన్నైలోని ఫారినర్స్ రీజనల్ కార్యాలయంలో అతడిని బహిష్కరించాలని ఈ నెల 23న ఉత్తర్వులు జారీ చేయగా... మరో రెండు రోజుల్లో అతడిని శ్రీలంకకు పంపించినట్లు చెబుతున్నారు. గతంలో శ్రీలంకలోని ఎల్టీటీఈలో పని చేసిన శాంతన్.. ను మరో రెండు రోజుల్లో శ్రీలంక పంపేయాలని నిర్ణయించారు! ఈలోపు అతడు అనారోగ్య కారణాలతో రాజీవ్ గాంధీ గవర్న మెంట్ ఆసుపత్రిలో చేరాడు. ఈ తేదీ ఫిబ్రవరి 28 ఉదయం 7:50 గంటల ప్రాంతంలో అతను గుండెపోటుతో మరణించాడని వైద్యులు గుర్తించారు! అతడు... క్రిప్టోజెనిక్ సిరోసిస్ అనే వ్యాదిలో బాధపడుతున్నట్లు తెలుస్తుంది. ఇతని భౌతికకాయాన్ని అంత్యక్రియల నిమిత్తం శ్రీలంకలోని ఇంటికి తీసుకెళ్లినట్లు ఉంది.. అందుకు తగిన ఏర్పాట్లు అందుబా టులో ఉన్నాయి. అతను మరణించే సమయానికి ఆసుపత్రిలో అతని సోదరుడు ఉన్నాడని అంటున్నారు. కాగా... రాజీవ్ గాంధీ కేసులో నలుగురు దోషులు... రాబర్ట్ పాయాస్, మురుగన్ అలియాస్ శ్రీహరన్, జయకుమార్ – శాంతన్ లు విడుదలైన తర్వాత వెల్లూరు జైలు నుంచి తిరుచ్చి సెంట్రల్ జైలు క్యాంపులో ఉన్న ప్రత్యేక శిబిరానికి తరలించబడ్డారు. ఈ తాజాగా మృతి చెందిన శాంతన్ ను 1990లో ఎల్.టీ.టీ.ఈ స్పాన్సర్ చేసిన విద్యార్థిగా ఇండియాకు వచ్చాడు. ఈ సమయంలో శ్రీపెరంబుదూర్ మైదానంలో రాజీవ్ గాంధీ హత్య జరిగిన సమయంలో ఆ బృందంతో లేనప్పటికీ... అతడు బయట ఉండి, ఏదైనా తప్పు జరిగితే ఎల్.టీ.ఈ. హ్యాండ్లర్ కు తెలియజేసేందుకు ఏర్పాటు చేయబడ్డాడు! దీంతో... అతనికి హత్య కుట్ర గురించి తెలుసు.. ఇదే సమయంలో అతడు హంతకులకు ఆశ్రయం కల్పించడంలో దోషిగా ఉన్నాడని ఈ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యపై సీఎంతో చర్చిస్తా...

హైదరాబాద్ నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని తెలంగాణ జన సమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, చాలాకాలంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చే అంశంపై గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో కొంత సానుకూలంగా ఉందని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని, ముఖ్యంగా చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ సాధనలో కూడా జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఒకటి రెండు చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, తిరిగి తీసుకున్న సంఘటనలు ఉన్నాయని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమస్య సానుకూలంగా పరిష్కారం జరిగే విధంగా త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే అంశంపై తనవంతు కృషి చేస్తానని అన్నారు. హైదరాబాద్ జిల్లా సహకార శాఖ అధికారి(డీసీఓ) డి.రమాదేవి మాట్లాడుతూ, తమ శాఖ తరపున జర్నలిస్టులకు సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. 2008 లో స్థాపించిన ఈ సొసైటీ లోని సభ్యులందరూ బాధ్యతగా ఉండాలని, సొసైటీ బైలా చట్టం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు నర్సయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి పిల్లి




రాంచందర్, కార్యవర్గ సభ్యులు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, వీరేశం, సీనియర్ జర్నలిస్టులు పులిపలుపుల ఆనందం, షోయబుల్లాఖాన్, బీఆర్ కే మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత.. అస్సాం రైఫిల్స్ దళాల మోహరింపు

మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఇంపాల్ ఈస్ట్ ప్రాంతంలో అస్సాం రైఫిల్స్ దళాల్ని మోహరించారు. మైతీ తెగలకు చెందిన ఆరంబాయ్ టెంగోల్ అనే క్యాడర్ ఓ సీనియర్ పోలీసు అధికారిని అపహరించడంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే పోలీసు, సెక్యూర్టీ బలగాలు తక్షణమే స్పందించిన రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అదనపు ఎస్పీ అమిత్ కుమార్‌ను ఆ దళాలు కాపాడాయి. ప్రస్తుతం ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించారు. ఆయన ఆరోగ్యం క్షేమంగా ఉంది.

## సంపాదకీయం

**గురువారం 29-02-2024**

# రాజకీయ అవినీతిపై పక్షపాతధోరణి !

ఎన్నికల వేళ ఏ పార్టీ నాయకులైనా తమ చెప్పదల్చుకున్నది.. మాత్రమే చెబుతారు. తాము ఘనంగా పాలించామని చెప్పుకుంటారు. తాము ప్రజలకు అంతా మంచే చేశామని చెబుతారు. అయితే అది నమ్మి మనమంతా గుడ్డిగా ఓట్లు వేస్తే మరో ఐదేళ్లు ఓడిపోవాల్సిందే. గత 75 ఏళ్లుగా జరుగుతున్న తంతు ఇదే. అందుకే ప్రజలే నాయకులకు ఎజెండా సెట్ చేయాలి. సమస్యలేమిటన్నది గ్రామాల వారీగా గుర్తించి ప్రకటించాలి. తాగుసాగునీటి సమస్యలు మొదలు, నిరుద్యోగం, విద్య,వైద్యరంగాలు, పన్నుల వ్యవస్థ తదితర అంశాలపై ప్రజలు చర్చించాలి. అవసరమైతే సమస్యల గురించి తెలుసుకుని చర్చించాలి. నిజానికి రాష్ట్రాల్లో అధికారం వెలగబెట్టిన వారు కానీ, దేశంలో అధికారం వెలగబెట్టిన వారు కానీ ప్రజల సమస్యలపై శ్రద్ధ పెట్టడం లేదు. దేశ ప్రజల సమస్యలపై అధికారంలో ఉన్న బిజెపి చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. అవినీతిపై యుద్ధం అంటూ వండకొట్టే లిక్కర్ స్కామ్ లో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేశారు. కానీ ఏడాదైనా కవిత విషయంలో చర్యలు లేవు. నిజంగానే అవినీతి జరిగివుంటే సిబిఐకి స్వేచ్ఛ ఇవ్వాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న మోడీ ఎందుకు చర్యలు తీసుకోలేదు. రైతుబంధులో అవినీతి జరిగింది. మిషన్ కాకతీయలో భారీ అవినీతి జరిగింది. బిజెపి నేతలకు చిత్తశుద్ధివుంటే ఈ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. అవినీతి కేసుల్లో బెయిల్‌పై ఉన్న జగన్‌ను ఇంతకాలం ఎందుకు రక్షించుకుంటూ వచ్చారు. ఇవన్నీ ఇప్పుడు ప్రజలముందున్న ప్రశ్నలు ఏ విషయంలో అయినా అవినీతి జరిగివుంటే తప్పకుండా చర్యలు తీసుకోవాల్సిందే. ఇదే సందర్భంలో అవినీతికి సంబంధించి ఎంతటి వారైనా ఉపేక్షించరాదు. వేలకోట్లు మింగిన అనేకమంది నేతలు, పారిశ్రామిక వేత్తలు, బ్యాంకు రుణాల ఎగవేతదారుల విషయంలో ఇదే వైఖరిని అవలంబించి ఉంటే బాగుండేది. విచారణలో స్వపక్షం, వ్యతిరేక పక్షం అన్న రీతిలో వ్యవహరించడం నయవంచన తప్ప మరోటి కాదు. లిక్కర్ కేసే కాదు..అవినీతి కేసులన్నింటినీ విచారించాల్సిందే. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న వారు ఎంతటి వారైనా జైలుకు పంపాల్సిందే. ప్రధానంగా రాజకీయ అవినీతిని దునుమాడాల్సిందే. రాజకీయాలను అడ్డం పెట్టుకుని ప్రజాధానం లూటీ చేసేవారు మళ్లీ పోటీచేయకుండా చూడాలి. బ్యాంకులకు రుణాలు ఎగవేసి దర్జాగా తిరుగుతున్న వారు ఎందరో ఇంకా దేశంలోనే ఉన్నారు. వారి చిట్టా తీయాల్సిందే. ఇకపోతే బిజెపికి అధికారం మినహా ఉన్న యావ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కానరావడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంపిసీట్లు తమవే అంటూ రంకెలు వేస్తున్నారు. నిజానికి రెండు తెలుగు రాష్ట్రాలకు బిజెపి ఒరగబెట్టిందేమీ లేదు. అలాగే నిధులకు సంబంధించి రాజ్యాంగానికి అనుగుణంగా నెరవేర్చాల్సిన బాధ్యతను కూడా చేయడం లేదు. విభజన సమస్యలను వదిలేశారు. మరి ఏం చేశారని బిజెపి ఎంపి సీట్లు ఇవ్వాలో ఇక్కడి నేతలు చర్చించాలి. కేవలం కెసిఆర్ అవినీతి, జగన్ అక్రమాలు అంటూ చేసే విమర్శలతో ప్రజలకు సంబంధం ఏమిటో చెప్పాలి. అలా అయితే కేంద్రంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలి. వారి అవినీతి గురించి తెలిసీ మిన్నకుండడం కూడా దేశద్రోహంగానే పరిగణించాలి. డబుల్ ఇంజిన్ అంటూ ఊదరగొడుతున్న వారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో పాలనపై చెప్పగలుగుతారా అన్నది ఆలోచన చేయాలి. అందుకే బిజెపి నేతల తీరు ప్రజలకు స్వాంతన కలిగించేలా లేదు. ఒకవేళ కెసిఆర్ లేదా జగన్ అవినీతికి పాల్పడితే విచారణ చేయించకుండా ఎందుకు పిట్ట బెదిరింపులు చేస్తున్నారో అర్థం కావడం లేదు. గతంలో ప్రగతిభవన్‌లోకి వస్తాం.. ఫాంహౌస్‌లోకి వస్తాం.. మా సంగతి చూస్తాం.. అంటూ సీఎం కేసీఆర్‌ను,జగన్‌ను బెదిరించడం ద్వారా తాత్కాలికంగా ఉద్రిక్తతలు రెచ్చగొట్టారు. ఇప్పుడేమో కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. నిజంగానే కెసిఆర్ అవినీతికి పాల్పడినట్లు తెలిసిన తరవాత కూడా ఎందుకు ఆధారాలతో బయటపెట్టలేక పోయారో చెప్పాలి. ప్రజలముందు నిలదీసివుంటే బిజెపి నిజాయితీ నిలిచేది. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ఎత్తిచూపితే తప్పు లేదు. కానీ వాటికి పరిష్కారం చూపాలి. కేంద్రం ఏం చేస్తున్నదో చెప్పాలి. ప్రాంతీయ పార్టీల పాలనను ప్రశ్నిస్తున్న వారు తాము ఏం చేస్తారో చెప్పలేక పోవడం రాజకీయ వైఫల్యం తప్ప మరోటి కాదు. సమస్యలపై ప్రజల పక్షాన ఎవరైనా కొట్లాడాల్సిందే. ప్రభుత్వాల పథకాలు నిలదీయాల్సిందే. ఏపిలో విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ కేంద్రాన్ని నిలదీస్తున్నారు. విభజన సమస్యలపైనా నిలదీస్తున్నారు. వివిధ హామీలు, ఉద్యోగాలు, నీటి పంపకాల పైనా కేంద్రాన్ని అన్ని పార్టీలు విమర్శిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యంలో అవసరమే. అయితే రాష్ట్రం లోని బిజెపి రాష్ట్ర సమస్యలపై కేంద్రం ఇచ్చిన హామీల గురించి కేంద్రాన్ని కూడా ప్రశ్నిస్తే మంచిది. వీటిని ఎందుకు ప్రశ్నించడం లేదు. అంతెందుకు విభజన సమస్యల్లో ఏవైనా ఎందుకు పరిష్కరించరని కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదో అన్నది స్థానిక బిజెపి నేతలు ఆలోచించాలి. కేవలం మోడీని కీర్తిస్తూ..నిత్య జపం చేస్తున్నంత మాత్రాన ప్రజల సమస్యలు తీరాయని అనుకుంటే పొరపాటు. ఆకలి, అధికధరలు, నిరుద్యోగం, విద్య,వైద్యం వంటి సమస్యలపై క్షేత్రస్థాయి అధ్యయనం చేసి, మోడీకి వివరించారా అన్నది చెప్పాలి. నిజానికి బిజెపి నేతలు ఎవ్వరూ ప్రజల సమస్యలను ప్రస్తావించే ప్రయత్నం చేయడంలేదు. ప్రజలు ఎదుర్కొంటున్న ధరలు, జిఎస్టీ మొదలు, గ్యాస్ భారం, నిత్యావసర ధరలపై ఒక్కమాటా మాట్లాడం లేదు. వీటిని ప్రధాని మోడీతో చర్చించే సాహసం చేయడం లేదు. ఓ జాతీయ పార్టీ అవలంబించాల్సిన రీతి వారిలో ఎక్కడా కానరావడంలేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రజల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుని వెళతామన్న లక్ష్యాన్ని ఆయా రాష్ట్రాల బిజపినేతలు ప్రకటించడం లేదు. మోడీ అంతా మంచే చేస్తున్నారని స్వామి భక్తి ప్రకటించి, ప్రజలను వంచించాల్సిన అవసరం లేదు. విశాఖ ఉక్కును కారు చౌకగా అమ్మేస్తున్నారు. ఇక కడప ఉక్కు రావడం కల్ల కాకమరోటి కాదు. బయ్యారం ఉక్కు ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై బిజెపి నేతలు ఎందుకు మాట్లాడరు. ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదు. ఎదురుదాడితో సమస్యలను పక్కదారి పట్టించే పార్టీగా బిజెపి నిలుస్తోంది. అధికారం కావాలంటే ప్రజలకు మంచి పనులు చేయాలి. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బిజెపి వైఖరి ఏమిటో చెప్పి ఓట్లు అడగాలి.

# సైన్యం పెత్తనానికి చుక్కెదురు?



బ్రిటిష్ పాలకులు కుతంత్రంగా జరిపిన దేశ విభజన అనంతరం భారత దేశంతో పోల్చుకుంటే పాకిస్తాన్ పుష్కలమైన ఆర్థికతో సంపన్న దేశంగా ఉండేది. అయితే, పలు కారణాల చేత సుపరిపాలన లోపించడంతో, పాలన నిర్వహణపై సైనిక నాయకత్వం ఆధిపత్యం కొనసాగుతూనే ఉండటంతో స్వతంత్రంగా దేశాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తే ప్రభుత్వం మనుగడ సాగించలేకపోయింది. తరచుగా సైనిక తిరుగుబాటు, ఎన్నికలు జరిగినా సైన్యం చెప్పుచేతలలో ఉండేవారే ఎన్నికవుతూ ఉండటం, సైనిక నాయకత్వం తీవ్రమైన అవినీతితో ఉండటంతో దేశం ఆర్థికంగా ఛిన్నాభిన్నం కావడం జరుగుతూనే ఉంది. మొదటి నుంచి ప్రభుత్వంపై తమ ఆధిపత్యాన్ని కొనసాగించడం కోసం భారత్‌ను ఒక బూచిగా చూపుతూ, తాము లేకపోతే భారత్ దురాక్రమణ చేస్తుందనే భయం సృష్టించే ప్రయత్నం సైనిక నాయకత్వం చేస్తూ వచ్చింది. సరిహద్దుల్లో కవ్వింపు లేకుండా చర్యలకు దిగడం ద్వారా భారత్‌తో సాధారణ సంబంధాలకు అవకాశం సైనిక ఉద్రిక్తతలకు దోహదపడుతోంది. బెనజీర్ భుట్టో, నవాజ్ షరీఫ్ వంటి కొందరు ప్రధానులు భారత్‌తో మంచి సంబంధాలకు చొరవ తీసుకున్నప్పటికీ వారిని అర్ధాంతరంగా గద్దె దింపారు. చివరకు ప్రధాన ప్రమేయం లేకుండా సైన్యాధిపతిగా ముషారఫ్ కార్గిల్ దురాక్రమణకు సాహసించడం జరిగింది. సైన్యపు నిర్వాకం ఫలితంగా నేడు పాకిస్తాన్ ఒక 'రోగ్' దేశంగా, తీవ్రవాదులకు ఆశ్రయం కల్పించే ప్రమాదకర దేశంగా, సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న దేశంగా అపి పాలైంది. నిత్యావసర వస్తువులు గగనమై, అప్పిచ్చేవారే లేక దేశం అలమటిస్తున్న సమయంలో ఫిబ్రవరి 8న జరిగిన ఎన్నికల్లో సైన్యం బలపరిచిన పార్టీలు, నేతలకు ఆ దేశ ప్రజలు ఓ విధమైన గుణపాఠం నేర్పారు. గత ఎన్నికల్లో సైనికుల మద్దతుతోనే ప్రధాన మంత్రి పదవి చేపట్టి, ఆ తర్వాత సైన్యంతో పొసగక పదవి కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్‌ను జైలులో ఉంచినా, ఆయన పార్టీకి గుర్తింపు లేకుండా చేసినా, పెద్ద ఎత్తున రిగ్గింగుకు హాజరైన 101 మంది స్వతంత్ర అభ్యర్థులుగా గెలిపించి ప్రజాస్వామ్యానికి ఆ దేశ ప్రజలు తమ స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అయితే, ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేకపోవడంతో దాదాపు రెండు వారాల పాటు తర్జనభర్జనలు పడిన తర్వాత చివరకు సంకీర్ణ ప్రభుత్వానికి దారితీసింది. రాజకీయ విద్వేషాలను పక్కన పెట్టి అధికారం కోసం నవాజ్ షరీఫ్ వ్యతిరేకని పాకిస్తాన్ ముస్లిం లీగ్- నవాజ్ (పిఎంఎల్-ఎన్), బిలావల్ భుట్టో రద్దుని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కేవలం తమకు ఎదురు తిరిగిన ఇమ్రాన్ ఖాన్‌ను రాజకీయంగా అంతం చేయడం కోసమే విదేశాలలో ఆశ్రయం పొందుతున్న నవాజ్ షరీఫ్‌ను దేశంలోకి రప్పించి, ఆయనపై ఉన్న కేసులను కొట్టి వేయించి, ఎన్నికల్లో పోటీపై ఉన్న ఆంక్షలను రద్దు చేయించి సైన్యం ఎంతగా మద్దతు ఇచ్చినప్పటికీ ప్రజా మద్దతు లభించలేదు. అనూహ్యమైన నగదు కొరతను ఎదుర్కొంటున్న పాకిస్తాన్ లో ఇప్పుడు ఎవరు ప్రధాని పదవి చేపట్టినా రాజకీయాలలో సైనిక జోక్యాన్ని ప్రజలు స్పష్టంగా తిరస్కరించారని ఫలితాలు వెల్లడి చేశాయి. గతంలో పలు పర్యాయాలు సైనిక తిరుగుబాటుతో సైన్యాధిపతులే దేశనాయకత్వం బాధ్యతలు చేపట్టారు. లేదా తమకు అనుకూలమైన కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరిచారు. అయితే రాజకీయాలలో సైన్యపు ప్రత్యక్ష జోక్యం కారణంగా పాకిస్తాన్ అభివృద్ధిలో అధ్వానస్థితికి చేరుకొన్న వాస్తవాన్ని ఆ దేశ ప్రజలు ఇప్పుడు గ్రహించారు. దేశ రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఆంతరంగిక భద్రత అంశాలను ఎవ్వరు ప్రభుత్వంలో ఉన్నా సైనిక కనుసన్నలలో నిర్వహిస్తూ ఉండడం ఆ దేశాన్ని కోలుకోలేని విధంగా దెబ్బ తీస్తున్నట్లు స్పష్టమైనది. అంతర్జాతీయంగా ఆ దేశ ప్రతిష్ఠ ఎన్నడూ లేనంతగా దిగజారింది. చివరకు అరబ్ దేశాలలో సహితం పాకిస్తాన్ పలుకుబడి సన్నగిల్లుతున్నది. పాకిస్థాన్‌లో ఏ ప్రధాన మంత్రి కూడా ఐదేళ్ల పూర్తి కాలాన్ని పూర్తి చేయలేకపోవడానికి సైన్యం జోక్యమే కారణం అని చెప్పవచ్చు. 1958లో పాకిస్తాన్ తన మొదటి సైనిక తిరుగుబాటును చూసింది. జనరల్ అయూబ్ ఖాన్ ప్రెసిడెంట్ ఇస్కాందర్ మీర్జా నుండి అధికారాన్ని చేజిక్కించుకున్నాడు, తరువాతి అతనిని ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా నియమించాడు. అయూబ్ ఖాన్ మార్షల్‌లా విధించి 1969 వరకు దేశాన్ని పాలించాడు. 1971లో భారత్‌పై జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత, జుల్ఫికర్ అలీ భుట్టో 1970లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి అధ్యక్షుడయ్యాడు. మూడు సంవత్సరాల తర్వాత ప్రధాన మంత్రి అయ్యాడు. జుల్ఫికర్ 1977లో ఎన్నికలలో మళ్లీ గెలిచాడు. కానీ అదే సంవత్సరంలో జనరల్ జియా-ఉల్-హక్ చేత పదవీచ్యుతుడయ్యాడు. జియా మార్షల్‌లా విధించారు. జాతీయ, అన్ని ప్రొవిన్షియల్ అసెంబ్లీలను రద్దు చేశారు. రాజ్యాంగాన్ని సస్పెండ్ చేశారు. జుల్ఫికర్‌ను జైలులో ఉంచి, ఉరి తీశారు. 1988లో విమాన ప్రమాదంలో జియా మరణించిన తర్వాత, బెనజీర్ భుట్టో ఆధ్వర్యంలో పిపిపి తిరిగి అధికారంలోకి వచ్చింది. 1999 వరకు పిఎంఎల్-ఎన్ , పిపిపిల మధ్య అధికార పోరు కనిపించింది. వీరిలో ఎవరూ పదవీకాలం పూర్తి చేయలేదు. 1999లో రక్తరహిత తిరుగుబాటులో నవాజ్ షరీఫ్‌ను జనరల్ పర్వేజ్ ముషారఫ్ తొలగించి బహిష్కరించారు. తదుపరి తిరుగుబాట్లు లేనప్పటికీ పాకిస్తాన్ సైన్యం ప్రభుత్వాలను పరోక్షంగా పర్యవేక్షించడంపై దృష్టి సారించింది. సైనిక ప్రాయోజిత ప్రభుత్వాన్ని సృష్టించే ప్రయత్నంలో ముషారఫ్ పిఎంఎల్-ఎన్, పిపిపిలను నిషేధించారు. పాకిస్తాన్‌లోని రాజకీయ పార్టీలు సైన్యపు ఆధిపత్య ధోరణి పట్ల అసహనంతో ఉంటూ ఉన్నప్పటికీ బలహీనమైన ఆర్థిక పరిస్థితి, ఏకాభిప్రాయం లేకపోవడం కారణంగా సైనిక ప్రయత్నాలను నిరోధించలేకపోతూ వస్తున్నారు. 2018 లో క్రికెట్ ప్రపంచంలో దిగ్గజ వ్యక్తి ఇమ్రాన్ ఖాన్ పిఎంఎల్-ఎన్, పిపిపిలను రెండింటినీ సైన్యం మద్దతుతో ఓడించి చరిత్ర సృష్టించారు. చిన్న పార్టీలతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఖైబర్ పఖ్తుంక్వా, పంజాబ్‌లలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, ఆ తర్వాత ఇమ్రాన్ పాలనతో సైన్యం విసుగు చెందటం,లెఫ్టినెంట్ జనరల్ నదీమ్ అర్జున్‌ను ఐఎస్ఐ చీఫ్ గా నియమించాలని ఇమ్రాన్ కోరినప్పుడు సైన్యంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. తదుపరి ఆర్మీ చీఫ్‌గా ఉండాలని భావించిన లెఫ్టినెంట్ జనరల్ ఫైజ్ హమీద్‌ను తదుపరి ఐఐఐ డిజిగా చేయడాన్ని ఖాన్ ప్రతిఘటించారు. ఆర్మీ చీఫ్ మునీర్‌ను ఐఎస్ఐ డిజిగా కూడా ఇమ్రాన్ తొలగించారు. మాజీ ఆర్మీ చీఫ్ కమర్ జావేద్ బజ్వాతో ఇమ్రాన్ సమస్యాత్మక సంబంధం పూర్తి శత్రుత్వానికి దారితీసింది. ఉక్రెయిన్ యుద్ధం వంటి విదేశాంగవిధానాలలో సైన్యానికి వ్యతిరేకంగా ఇమ్రాన్ వ్యవహరించారు. దానితో చివరికి 2022లో అవిశ్వాస తీర్మానం ద్వారా ఇమ్రాన్‌ను తొలగించారు. అప్పటి నుండి ఇమ్రాన్‌ను ఓ 'శత్రువు'గా సైన్యం చూడటం. అరెస్ట్ అయి జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో చిరకాలం ప్రత్యర్థులుగా ఉన్న రెండు ప్రధాన పార్టీలు కలిపి ఏర్పరచే సంకీర్ణం సుస్థిరత ప్రశ్నార్థకమని చెప్పవచ్చు. అయితే, పొరుగు దేశంలో స్థిరమైన ప్రభుత్వం లేకపోవడం, అస్థిరమైన సంకీర్ణం అధికారంలో ఉండటం అంటే పరోక్షంగా సైనిక పాలన ఉన్నట్లే భారత్ భావించాల్సి వస్తుంది. దానితో భారత్ భద్రతాపరమైన సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

# కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం



హైదరాబాద్,కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప ÷-రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కెటిఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మాజీమంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని కొన్ని రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వచ్చిందని.. భూగర్భజలమట్టం పెరిగిందని అన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంతడబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకో వాల్సిందే అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డా. తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తి పోయాల్సిందేనని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తి పోతలకు డిజైన్ చేశామని కేటీఆర్ వివరించారు. ఖర్చులు లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, ఐఐటిలు కట్టొద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా? అని ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్.. మార్చి 1వ తేదీన 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ రోజున ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా ముఖ్య నేతలందరితో కలిసి దశల వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. 'ఛలో మేడిగడ్డ' కార్యక్రమానికి కాంగ్రెస్ వాళ్లు వస్తానంటే వాళ్లను కూడా తీసుకెళ్తామన్నారు. అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. దురదృష్టవశాత్తు రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని.. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు కేటీఆర్. బెంగాల్‌లో ఫరక్కా బ్యారేజ్ కూలిందని గుర్తు చేశారు. తెలంగాణలో కడెం ప్రాజెక్టు, సింగూరు, మూసి గేట్లు కొట్టుకుపోయాయని, గుండ్లవాగు ప్రాజెక్ట్ సైతం కొట్టుకు పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మచ్చు ప్రాజెక్ట్ కూలిపోతే 2వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పియర్స్ కుంగితే సరి చేయొచ్చునని కేటీఆర్ చెప్పారు. మేడిగడ్డలో కాపర్ డ్యామ్ కట్టి రీపేర్ చేయొచ్చున్నారు. మేడిగడ్డపై విచారణ చేయాలని.. బాధ్యులు పై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తమ మీద ఉన్న కోపాన్ని రైతులపై చూపొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. చిన్న ప్రమాదాన్ని భూతద్దంలో చూపి పొలిటికల్ మైలేజి పొందే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవుచెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ పేరుతో ఇచ్చిన బిల్డప్ చాలు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ చురకలంటించారు. ముందు చేయాల్సిన పని చేయండని ప్రభుత్వ పెద్దలకు హితవుచెప్పారు. కాగ్ రిపోర్ట్ భగవద్గీత కురాన్, బైబిల్ కాదని గత కాంగ్రెస్ పాలకులే చెప్పారని పేర్కొన్నారు. చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమానికి అవసరమైతే అనుమతి తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి.. దశలవారీగా అన్ని చోట్లకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ ప్రజలతో పాటు ఆరోపణలు చేస్తున్న అధికార కాంగ్రెస్ నేతలకు చూపిస్తా మని స్పష్టం చేశారు. దశల వారీగా ప్రాజెక్టును సందర్శించి.. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తా మన్నారు. అధికార కాంగ్రెస్ మేడిగడ్డపై చేస్తున్న కుట్రను ఎండగడతామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో కడెం ప్రాజెక్టు, గుండ్ల వాగు, మూసీ ప్రాజెక్ట్, సింగూర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ వంటి అనేక ప్రాజెక్టుల్లో సమస్యలు వచ్చాయి. పాడైన బ్యారేజీలు మరమ్మతుకు ఇంజినీరింగ్ పరిష్కారాలు ఉన్నాయి. ఓ కాపర్ డ్యాం నిర్మాణం చేసి ఆ 3 పిల్లర్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించవచ్చు. మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే.. అందుకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని శాసనసభలోనే మేం చెప్పాం. రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా రైతు ప్రయోజనాలే అందరికీ ముఖ్యంగా ఉండాలి. కాపర్ డ్యాం నిర్మాణం చేసి వెంటనే మేడిగడ్డకు మరమ్మతులు నిర్వహించండి.' అని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న వర్షాకాలంలో వచ్చే వరదతో 3 బ్యారేజీలను కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా నేతలు డ్రామాలు ఆపి పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ మాత్రమే కాదని.. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలో మీటర్ల మేర కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141

# మసకబారుతున్న సిబిఐ...

కడప,సిబిఐ చేపడుతున్న కేసుల్లో ఎన్ని నిజాలు నిర్ధారణ అయ్యాయో తెలియడం లేదు. ఎన్ని కేసులు బయటకు వచ్చాయో తెలియడం లేదు. ఇటీవలి కాలంలో కొన్ని కేసులు మాత్రం కేవలం బెదిరింపులకే పరిమితం అవుతున్నాయి. లిక్కర్ కేసులో నిజాలు రాబట్టలేకపోయారు. అంతెందుకు ఐదేళ్లయినా వైఎస్ వివేకాను హత్య చేసిన వారెవరో తేల్చలేదు. నిర్ధారించలేదు. సరికదా కేసును కొలిక్కి తీసుకుని రాలేదు. ఈ కేసులో ఆరోపణలు, విచారణలు ఎదుర్కొంటున్న వారంతా అమయకులని సిఎం జగన్,సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. సొంత చిన్నాన్న హత్యకేసును కొలిక్కి తేవాలన్న దక్షత కూడా లేకుండా పోయింది. నిజానికి అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి అనేకానేక కేసులను తవ్వుతూ..అనుమానం ఉన్నవారినల్లా బొక్కలో తోస్తోంది. కానీ వివేకానంద రెడ్డి హత్య కేసులో మాత్రం మిన్నకుంటోంది. ఇక్కడే అందరికీ అనుమానాలు వస్తున్నాయి. సొంత చిన్నాన్న హత్య కేసును ఛేదించలేని చేవ చచ్చిన పాలకుడిగా జగన్ ప్రజల ముందు నిలిచాడు. మానాన్నను చంపినవాళ్లను ఇంకెప్పుడు పట్టుకుంటారని దారుణ హత్యకు గురైన వై.ఎస్. వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి అడిగిన సూటి ప్రశ్నకు నేటికీ సమాధానం దొరకలేదు. సోదరుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తనకు న్యాయం జరగడం లేదని స్వయంగా ఆమె ఆవేదన వ్యక్తంచేయడం కూడా జగన్ వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఈ కేసును హైదరాబాద్‌కు బదలాయించిన తరవాతనే కొంత కదలిక వస్తోంది. అయినా సిబిఐ కూడా దీనిని తేల్చలేక పోయింది. వివేకా హత్యను ఎవరో కానీ చాలా తెలివిగా చేశారని అనిపిస్తోంది. ఎవరికీ చిక్కకుండా ఉంటున్న చిక్కడు దొరకడు ఎవడో సిబిఐ కూడా పట్టుకోలేక పోతున్నది. అంటే పక్కా ప్రణాళికతోనే చేశారని అనుకోవాలి. ఆనవాళ్లు లేకుండా..అనుమానాలు రాకుండా...విచారణలో దొరక్కుండా హత్యను చాలా పక్కాగా చేశారని అర్థం అవుతోంది. సిబిఐ కూడా ఈ విషయంలో కూపీలాగ లేకపోతున్నది. మరోవైపు సిబిఐ విచారణలో భాగంగా అవినాశ్ రెడ్డిని విచారించడం తో వైసిపి ఎందుకనో ఉలిక్కిపడుతోంది. అవినాశ్ రెడ్డి అమాయకుడని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. రాజకీయంగా అడ్డు తొలగించుకునేందుకే వివేకాను హత్య చేశారన్న ప్రాథమిక అంచనా అంటూ ప్రచారం సాగుతోంది. ఇది నిజమా కాదా అన్నది సిబిఐ దర్యాప్తులో బట్టబయలు కానుంది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో సిఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి, అవినాశ్ రెడ్డిలకు మాత్రం కేసును త్వరగా తేల్చి నిందితులను పట్టుకోవాలన్న పట్టుదల ఎక్కడా కానరావడం లేదు. పులివెందులలో తమ బంధువులు కాకుండా బయటి వ్యక్తులు వచ్చి హత్య చేసే అవకాశమే లేదని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిపై తనకు అనుమానం ఉందని డాక్టర్ సునీత.. గతంలోనే చెప్పారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఎటూ తేల్చకపోవడంతో సిబిఐ పనితీరుపైనా అనుమానాలు పెరుగు తున్నాయి. నిజానికి వివేకా పట్ల గౌరవం ఉండివుంటే ఈ కేసులో సిఎం జగన్ సీరియస్‌గానే స్పందించి ఉండేవారు. డాక్టర్ సునీత ప్రశ్నలకు, సందేహాలకు సమాధానం చెప్పవలసి వస్తుందనే మౌనంగా ఉంటున్నారా అన్నది కూడా అర్థం కావడం లేదు. కోడికత్తి కేసు కూడా ఇలాగా నీరుగారి పోతోంది. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే వివేకా హత్య కేసును ఛేదిస్తారని అంతా భావించారు. కానీ నీరుగార్చే ప్రయత్నాలను ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చేశారన్న అనుమానాలు కూడా బలపడుతున్నాయి. ఎందుకంటే చంద్రబాబు హయాంలో హత్య కేసును దర్యాప్తు చేయడానికి నియమితులైన అధికారులను జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బదిలీ చేశారు. వారిలో కొందరికి పోస్టింగులు కూడా ఇవ్వలేదు. హత్య కేసును నీరుగారుస్తున్నారన్న అనుమానం రావడంతో వివేకా సతీమణి హైకోర్టును ఆశ్రయించారు. తన భర్త హత్య కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకున్నారు. సీబీఐ దర్యాప్తు విషయంలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యూటర్న్ తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక సీబీఐ దర్యాప్తు అవసరం లేదని ప్రభుత్వం తరఫున అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. దీంతో కేసును త్వరితగతిన ఛేదిస్తారని అంతా భావించారు. కానీ అలాంటిదేమీ లేకుండా పోయింది. సొంత బాబాయ్‌ని దారుణంగా చంపినవారిని పట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఆధీనంలోని పోలీస్ శాఖ ఎందుకు విఫలం అయ్యిందనేదానికి సమాధానం లేదు. అలాగే హత్య ఎవరు చేశారో..ఎందుకు చేశారో పక్కన పెడితే జగన్‌కు ఇందులో ఆసక్తి లేకుండా పోయిందన్నది వాస్తవం. అందువల్ల ఆయన ఈ కేసును పెద్దగా పట్టించుకోవడం లేదు. వైఎస్ షర్మిల కూడా విచారణ జరగాలని కోరుకుంటున్నారు. దోషులు పట్టుబడాల్సి ఉందంటున్నారు. కానీ కుటుంబంలో ఎక్కడా వివేకానంద మర్డర్‌పై సీరియస్‌గా మద్దతు దక్కడం లేదు. ఈ హత్య కేసులో సిబిఐ విచారణ ద్వారా నిజాలు వస్తాయని భావించినా..సిబిఐ కూడా తేల్చలేకపోయింది. సిబిఐ కూడా కేసులు తేల్చడంలో పూర్తిగా విఫలం అవుతోంది.

# 4గురి ఘోషే..

హైదరాబాద్,చురక పెట్టిన రేవంత్ డైలీ బేసిస్ లో తనపై విమర్శలు చేస్తున్న కేసీఆర్ కుటుంబంపై మరోసారి చివాట్లు పెట్టారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ ఎన్నికల సమయంలో రేవంత్ ను ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ పార్టీ తరపున 30సీట్లు కూడా వచ్చేవి కావంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరోవైపు తాను పాల్గొనే ప్రతి ప్రోగ్రాంలోనూ మాజీ మంత్రి హరీశ్ సైతం సీఎం రేవంత్ పై విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు. ఇలాంటి వేళ.. తాజాగా సచివాలయంలో సింగరేణి కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా నిదర్శనం. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ కేసీఆర్ కుటుంబంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత కూడా ఆ కుటుంబంలోని నలుగురి ఘోష మాత్రమే వినిపిస్తోందంటూ చురకలంటించారు. వివాదాల పేరుతో వేలాది ఉద్యోగాల భర్తీని నిలిపేశారన్న ఆయన.. కోర్టు కేసులను పరిష్కరించి నియామక పత్రాలను తాము అందించామని తెలిపారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కట్ట ప్రాజెక్టులు కూలిపోతున్నట్లుగా ఉన్నాయి. కుంగిపోయిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎలా ఎత్తిపోయాయో చెప్పమంటే చెప్పలేదన్న సీఎం రేవంత్.. అన్నారం పగిలిపోయిన కారణంగా నీళ్లు వృథాగా పోతున్నాయి. ఏపీ ప్రభుత్వం వందల టీఎంసీలు తరలించుకుపోతుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్న ఆయన.. ముఖ్యమంత్రి జగన్ కు విందులు ఇచ్చి ఒప్పందాలు చేసుకొని కృష్ణా జలాల్ని ఇచ్చారన్నారు. తెలంగాణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దివాలా తీయించారని తెలిపారు. రూ. 7లక్షల కోట్ల అప్పు ఊబిలోకి నెట్టారని.. ఇవాళ అప్పులపై వడ్డీలకే ఏటా రూ. 70వేల కోట్లు చెల్లించాల్సి వస్తోందన్నారు. ఇంత వేగంగా ఒక రాష్ట్రాన్ని దివాలా తీయించిన ముఖ్యమంత్రి దేశంలోనే మరెవరూ లేరన్న రేవంత్.. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితిని కేసీఆర్ కల్పించారు. సంక్షేమ పథకాలు పేదలకు అందాలన్న ఉద్దేశంతో రేషన్ కార్డులకు నిబంధనలు పెడుతున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల గుర్తింపు నిరంతరం సాగుతుందని.. కొత్త రేషన్ కార్డుల్ని జారీ చేసి.. నిరంతరం కొత్త లబ్దిదారుల్ని చేరుస్తామన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా పథకాలను వర్తింపజేస్తే కోటీశ్వరులు కూడా దరఖాస్తులు పెట్టుకుంటారన్న ముఖ్యమంత్రి.. కొన్నేళ్లుగా వానలు బాగా

# డేంజర్ బెల్స్...

హైదరాబాద్,తెలంగాణ రాజధాని హైదరాబాద్ సిటీలో ఏటేటా వాయు కాలుష్యం పెచ్చు పెరిగిపోతోంది. దక్షిణ భారత దేశంలోని మెట్రో నగరాల్లో హైదరాబాద్‌లోనే అత్యధికంగా వాయు కాలుష్యం ఉందని ఇటీవల గ్రీన్ పీస్ ఇండియా అధ్యయనంలో వెల్లడైంది. దక్షిణాది నగరాలైన బెంగళూరు, చెన్నై, కొచ్చి నగరాలతో పోలిస్తే భాగ్యనగరంలోనే 2.5 పీఎం పది కాలుష్య కారకాలు ఎక్కువగా ఉన్నాయని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న ప్రమాణాల కంటే 14 రెట్లు అధికంగా మన నగరంలో కాలుష్యం విడుదల అవుతోంది. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లోనూ కాలుష్య నగరాల జాబితాలో మహానగరం చేరడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. హైదరాబాద్ సిటీలో పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం పెరిగింది. బంజారాహిల్స్‌లో వాయుకాలుష్యం 127 ఏక్యూఐ, కేపీహెచ్‌బీలో 124, పాతనగరం జూపార్కు ప్రాంతంలో 144, సైదాబాద్‌లో 110 ఏక్యూఐకి చేరింది. పారిశ్రామికవాడలున్న మల్లాపూర్, నాచారం, బాలానగర్, పటాన్‌చెరు, పాశమైలారం, చర్లపల్లి ప్రాంతాల్లో వాయు కాలుష్యం అనూహ్యంగా పెరిగిపోతోంది.

ఇవిగో.. కాలుష్యానికి కారకాలు!

సరాసరిగా ప్రతినిత్యం హైదరాబాద్ నగరంలో ఉదయం 8.30 గంటలకు వాయు కాలుష్యం 158 ఏక్యూఐకి చేరిందని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారిక లెక్కలే చెబుతున్నాయి. కాలుష్యం పెరగడానికి పలు కారణాలున్నాయి. వాహనాల ఉద్గారాలు, భవన నిర్మాణ కార్యకలాపాలు, కర్మాగారాలు వాయు కాలుష్యానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. గాలిలో నైట్రోజన్ డై ఆక్సైడ్ ఎక్కువగా ఉంది. దేశ రాజధాని నగరమైన ఢిల్లీ వాయు కాలుష్యంలో అగ్రస్థానంలో ఉండగా, ఆ తర్వాత కోల్‌కతా, హైదరాబాద్ నగరాలున్నాయి. ఆర్థిక రాజధాని ముంబయి కంటే కూడా హైదరాబాద్ సిటీలో వాయు కాలుష్యం ఎక్కువగా ఉందని తేలింది.

వరల్డ్ టాప్ మోస్ట్ జాబితాలో హైదరాబాద్

ప్రపంచ కలుషిత మెట్రో నగరాల జాబితాలోకి హైదరాబాద్ చేరింది. నగరంలో రోజుకు 7వేల మెట్రిక్ టన్నుల చెత్త విడుదల అవుతోంది. ఈ చెత్త వల్ల కూడా కాలుష్యం పెరిగిపోతోంది. నగర శివార్లలో డంపింగ్ యార్డు నుంచి తీవ్ర దుర్గంధం వెలువడుతోంది. విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో జనాభాతో పాటు వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇప్పటికే 70 లక్షలకు పైగా వాహనాలున్నాయి. వాహనాల కాలుష్యంతోపాటు.. భవనాలు, రోడ్ల నిర్మానాల వల్ల కూడా వాయు కాలుష్యం ఏర్పడుతోంది. వచ్చే పదేళ్లలో నగరంలో కాలుష్యం పెరిగి ముక్కు మూసుకొని జీవనం గడిపే పరిస్థితులు ఏర్పడనున్నాయి.

పరిశ్రమల నుంచి కలుషిత వాయువులు..

నగర శివార్లలోని పటాన్ చెరు, పాశమైలారం, మియాపూర్, కాజుపల్లి, ఐడీఏ బొల్లారం, బాచుపల్లి, జీడిమెట్ల, బాలానగర్, మల్లాపూర్, నాచారం, మౌలాలీ, చర్లపల్లి ప్రాంతాల్లోని కాలుష్య కారక పరిశ్రమలను అవుటర్ రింగ్ రోడ్డుకు బయటకు తరలిస్తామని ప్రభుత్వం చెప్పినా.. ఇంకా అమలు కాలేదు. పరిశ్రమల నుంచి వాయు కాలుష్యం నగరానికి వ్యాపిస్తోంది. పరిశ్రమల నుంచి కలుషిత వాయువులు వెలువడడంతో గాలి నాణ్యత తగ్గుతోంది. కెమికల్ పరిశ్రమల వల్ల భూగర్భ జలాలు, జలవనరులు కలుషితం అవుతున్నాయి. పారిశ్రామిక వ్యర్థ జలాలు, మురుగునీరు హుసేన్ సాగర్, మూసీ నదుల్లో కలుస్తుండటంతో అవి కూడా కాలుష్య కాసారాలుగా మారాయి. బోరుబావుల్లో నీరు రంగు మారడంతో పాటు దుర్వాసన వస్తోంది.

ఉల్లంఘనలపై ఫిర్యాదులు..

గాలి కాలుష్యంతో సోషల్ మీడియా, ఆన్ లైన్ ద్వారా కూడా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఫిర్యాదులు స్వీకరిస్తోంది. ఈ ఫిర్యాదులను పరిశీలించేందుకు 24 గంటల పాటు మానిటరింగ్ సెల్ ఉంది. ఫిర్యాదులపై మానిటరింగ్ టీమ్, క్విక్ రియాక్షన్ టీమ్, రీజనల్ ఆఫీసర్లు, టాస్క్ ఫోర్స్ టీమ్‌లు వెళ్లి గాలి నాణ్యతను పర్యవేక్షిస్తుంటాయి. హైదరాబాద్ నగరంలో కాలుష్య ఫిర్యాదులపై 77 పరిశ్రమలను టీఎస్ పీసీబీ అధికారులు ఫిబ్రవరి నెలలో తనిఖీలు చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు తెలంగాణలోని మల్లాపూర్, జీడిమెట్ల, గడ్డపోతారం, బొంతపల్లి, పటాన్ చెరు, తక్కళపల్లి, వాడపల్లి, పిట్టంపల్లి, గుమ్మడిదల, చౌటుప్పల్, నందనం, కుషాయిగూడ, చెట్లగౌరారం, మణుగూరు, హయత్ నగర్, బీబీనగర్, బొమ్మలరామారం, మేడ్చల్ దేవాపూర్, మారేపల్లి, ఇస్నాపూర్, మహేంద్రనగర్, పాల్వంచ, దుండిగల్, కవాడిపల్లి, నారాయణగిరి, చిలకమర్రి, పెద్దకాపర్తి ప్రాంతాల పరిశ్రమల్లో పీసీబీ అధికారులు నిరంతర తనిఖీలు చేస్తున్నారు.

ఆన్‌లైన్ ఫిర్యాదులకు జనవాణి..

పలు కంపెనీల్లో నిర్ణీత ప్రమాణాల కంటే అధిక కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని పీసీబీ అధికారులు తేల్చారు. వాయు కాలుష్యంపై ఆన్ లైన్ ఫిర్యాదుల కోసం కాలుష్య నియంత్రణ మండలి జనవాణి కాలుష్య నివారిణి పేరిట యాప్‌ను కూడా ప్రవేశపెట్టింది. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వాయు కాలుష్యంపై ప్రజలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది. నగరంలోని కాలనీ సంక్షేమ సంఘాలు కాలుష్యంపై ఫిర్యాదులు సమర్పించాయి. మల్లాపూర్, నాచారం కాలుష్య కారక పరిశ్రమలపై తాము పీసీబీకి ఆయా పీడిత ప్రాంతాల సంక్షేమ సంఘాలు ఫిర్యాదు చేశాయి. వీటిపై స్పందిస్తూ కాలుష్య నియంత్రణ అధికారులు దర్యాప్తు మొదలు పెట్టారు.

పెరుగుతున్న శ్వాసకోశ వ్యాధులు..

కాలుష్యం వల్ల నగర ప్రజలు శ్వాసకోశ వ్యాధుల పాలవుతున్నారు. కలుషిత వాయువుల వల్ల కళ్లు, ముక్కు మండుతూ ప్రజలకు చికాకు కల్పిస్తున్నాయి. దీనివల్ల ఊపిరితిత్తులు కూడా దెబ్బతింటున్నాయి. కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడటంతోపాటు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. నగరంలోని హుస్సేన్ సాగర్ సరస్సు నీటి నాణ్యతలో క్షీణించిందని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తాజా పరిశీలనలో తేలింది. సరస్సు కాలుష్య కాసారంగా మారడంతో సాగర్ చుట్టూ ఉన్న నెక్లెస్ రోడ్డుపై వాయుకాలుష్యం పెరిగింది. సాగర్ నీటిలో మల కోలిఫారమ్‌తో సహా బ్యాక్టీరియా, హానికరమైన వ్యర్థాలు పెరిగాయని పీసీబీ తేల్చి చెప్పింది. మూసీలో కూడా మురుగునీరు చేరుతుండటంతో దుర్గంధం వ్యాపిస్తోంది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మూసీ అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టారు. నీటి నాణ్యతను మెరుగుపర్చడానికి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు పనిచేస్తున్నా కాలుష్యం తగ్గడం లేదు. బంజారా నాలా నుంచి మురుగునీటి వ్యర్థాలు సాగర్‌లో కలుస్తున్నాయి.

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం శిరోధార్యం..

కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం శిరోధార్యంగా కనిపిస్తోంది. ఇదే విషయాన్ని రాష్ట్ర కాలుష్య మండలి తాజాగా ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో పేర్కొంది. హైదరాబాద్ నగరంలో వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతున్నందున దీనికి తెర వేసేందుకు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని సూచించింది. నగరంలో జనసాంద్రత పెరగడంతోపాటు– కాలుష్యం ఏ రోజు కారోజు పెరుగుతుందని, దీన్ని నివారించడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాల్సి ఉందని స్పష్టం చేసింది. ఇటీ–వల నగరంలో మల్టీస్టోరేజ్ భవనాల నిర్మాణం వల్ల దుమ్మూ, ధూళి పలు ప్రాంతాల్లో పెరుగుతుందని పీసీబీ ఆందోళన వ్యక్తం చేసింది. పొగ అయితే గొట్టం ద్వారా పైకి పోతుందని, నిర్మాణరంగం ద్వారా వెలువడే వ్యర్థాలు గాలిలో వ్యాపించి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయని నివేదికలో పేర్కొంది.

# ఆ డజనే.. యమ డేంజర్ .. వైసీపీకి చెక్ మేట్



విజయవాడ విజయమోవీర స్వర్గమో!.. అనే రీతిలో ఏపీలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పుడే ఇలా అందరినీలో నరాలు తెగే ఉత్కంఠకు తెరలేపుతుంటే.. టీడీపీ, జనసేన ఉమ్మడి పోరాట ఫలితంపై రాజకీయ విశ్లేషకులు తమ ఆలోచనలకు పదును పెడుతున్నారు. ఏయే స్థానాల్లో ఈ రెండు పార్టీల ప్రభావం ఎంత ఉంటుందో అంచనాలను రెడీ చేస్తున్నారు. అసలు కథేంటంటే.. ఆంధ్రప్రదేశ్?లో రాబోయే ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తొలి జాబితా ప్రకటించారు. జనసేనకు 24 స్థానాలు కేటాయించగా.. అందులో ఐదు స్థానాల్లో అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. టీడీపీ 94 స్థానాల్లో అభ్యర్థుల పేర్లను తొలి జాబితాలో వెల్లడించింది. లోక్?సభ స్థానాలకు వచ్చే సరికి జనసేనకు 3 స్థానాలు కేటాయించారు. వాటికి అభ్యర్థులను ఖరారు చేయాలి. బీజేపీతో పొత్తు విషయంలో క్లారిటీ వచ్చిన తర్వాత టీడీపీ ఎన్ని లోక్?సభ స్థానాల్లో పోటీ చేస్తుందో స్పష్టత రానుంది.. అందుకే ఎంపీ అభ్యర్థుల జోలికి వెళ్లలేదు. ఇక తాజాగా టీడీపీ ప్రకటించిన 34 స్థానాల్లో 10వేల లోపు ఓట్ల తేడాతోనే గత ఎన్నికలలో ఓడిపోయింది.. ఇప్పుడు జనసేనతో కలవడం వల్ల 34 స్థానాల్లో గెలుపు సునాయాసమని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు.

ఆ 34 స్థానాలపైనే.. ఉమ్మడిసేన గంపెడాశలు

ఉమ్మడిగా టీడీపీ–జనసేన ఎన్నికలకు సిద్ధమైన నేపథ్యంలో ఈ ప్రభావం వైస్సార్ సీపీపై ఎంత? అనేది ఆసక్తిగా మారింది. గత ఎన్నికల్లో ఎవరికివారే రీతిలో విడివిడిగా పోటీచేశారు. కానీ, తాజా ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి వెళు న్నాయి. దీంతో ఓట్లు చీలకపోతే.. చాలా వరకు నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీకి ఇబ్బంది తప్పదని ఉమ్మడి సేన ఆశపడుతోంది. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలిచిన స్థానాల్లో వైసీపీ ఈ సారి మరింత బలం పుంజుకున్నా.. టీడీపీ జనసేన మాత్రం సొంత లెక్కలతో ఆత్మవిశ్వాసం ప్రదర్శిస్తున్నాయి.

వైసీపీకి 5 వేలలోపు మెజారిటీ స్థానాలు

2019 ఎన్నికల్లో 5వేల లోపు మెజారిటీతో వైఎస్సార్?సీపీ గెలిచిన స్థానాలు 12 ఉన్నాయి. విజయవాడ సెంట్రల్ 25 ఓట్ల మెజారిటీ రాగా , తిరుపతి 708ఓట్ల మెజారిటీ, పొన్నూరు– 1,112 ఓట్ల మెజారిటీ, నెల్లూరు సిటీ– 1,988 ఓట్ల మెజారిటీ , తణుకు– 2,195 ఓట్ల మెజారిటీ , నగరి - 2,708 ఓట్ల మెజారిటీ , కొత్తపేట –4,038 ఓట్ల మెజారటీ , ఏలూరు– 4,072 ఓట్ల మెజారిటీ , యలమంచిలి– 4,146 ఓట్ల మెజారిటీ , తాడికొండ– 4,433 ఓట్ల మెజారిటీ , ప్రత్తిపాడు - 4,611 ఓట్ల మెజారిటీ , జగ్గయ్యపేట–,778 ఓట్ల తేడాతో తెలుగుదేశం ఓడిపోయింది. వీటిలో టీడీపీ–జనసేన మిత్రపక్షం ప్రభావం ఎక్కువగానే ఉండనుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. కానీ ఈ 12 స్థానాల్లోనూ విజయం తమదేనని వైసీపీ ధీమాగా ఉంది.10వేల లోపు మెజారిటీ స్థానాలు2019 ఎన్నికల్లో 5 నుంచి –10 వేల లోపు మెజారిటీతో 22 స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. రామచంద్రపురం –5,168 ఓట్ల మెజారిటీ , మంగళగిరి - 5,337, కర్నూలు - 5,353, ముమ్మిడివరం - 5,547, శ్రీకాకుళం –5,777, మచిలీపట్టణం - 5,851, విజయనగరం - 6,417, నరసాపురం– 6,436, ప్రత్తిపాడు (ఎస్సీ)– 7,398, తాడిపత్రి - 7,511 , విజయవాడ వెస్ట్–7,671, పెడన –7,839, పీలేరు –7,874, అనకాపల్లి – 8,169, చిలకలూరిపేట – 8,301, బొబ్బిలి–8,352, భీమవరం – 8,357, కాకినాడ రూరల్ – 8,789, సంతనూతలపాడు – 9,078, కైకలూరు – 9,357, భీమిలి –9,712, వేమూరు – 9,999 ఓట్ల తేడాతో టీడీపీకి ఓటమి తప్పలేదు. . తాజాగా ఈ నియోజకవర్గాల్లో జనసేన–టీడీపీ ఓట్లు చీలక పోతే.. ఈ 22 స్థానాల్లో వైసీపీకి గడ్డు కాలమే అని ఉమ్మడి సేన ఆశపడుతుంది. ఇవ్వన్నీ పాత లెక్కలు, అసలు లెక్కలు వేరేగా ఉంటాయని, ఈ స్థానాల్లో తాము గెలవటం ఇప్పటికే ఖాయమైందని వైసీపీ నేతలు వాదిస్తున్నారు.

ఆ డజనే వైసీపీకి యమడేంజర్

అధికార పార్టీ ఎంత ఆత్మవిశ్వాసం ప్రదర్శించినా.. 12 స్థానాల్లో ఇరకాటం తప్పదని రాజకీయ విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. ఎందుకంటే టీడీపీ, అధికార పార్టీ ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. టీడీపీ, జనసేన బలం చెక్కు చెదరటం కష్టం. అదే జరిగితే ఏపీలో వైసీపీ 175 ఖాయం అని పొలిటికల్ ఎనలిస్టుల వాదన. కానీ, భీమవరం, నర్సాపురం, కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్, ముమ్మిడివరం, తణుకు, కొత్తపేట, ప్రత్తిపాడు (గుంటూరు జిల్లా), విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, పెడన, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేనకు అభిమానుల సంఖ్య ఎక్కువగా ఉంది. గత ఎన్నికల్లో ఓడిపోవటానకి ప్రధాన కారణం పోల్ మేనేజ్ మెంట్ లేకపోవటమే అని రాజకీయ పరిశీలకుల అంచనా.. జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ పోటీ చేసిన భీమవరం నియోజకవర్గంలో జనసేనకు 62,285 ఓట్లు వస్తే%ొా% టీడీపీకి 54,037 ఓట్లు లభించాయి. అధికార పార్టీ అభ్యర్థికి సుమారు 70 వేల ఓట్లు రావటంతో సుమారు 8 వేల కోట్లతో జనసేనాని దెబ్బతిన్నారు.

టీడీపీ, జనసేన పోటీతో ఈజీ..

ఇప్పుడు ఇదే సీటులో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే.. వీరిద్దరి ఆధిక్యాన్ని అధిగమించాలంటే అధికారపార్టీకి కనీసం లక్ష పదిహేన వేల ఫిక్సెడ్ ఓటు బ్యాంకు ఉండాలంటే అతిశయోక్తి కాదు. ఇక నర్సాపురం నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి నయనార్ 49,120 ఓట్లు, తెలుగుదేశం పార్టీకి 27,059 ఓట్లు లభించగా విజేత వైసీపీ అభ్యర్థికి 55,556 ఓట్లు వచ్చాయి. ఇక్కడ కూడా ఉమ్మడి బలమే ఎక్కువ. మిగిలిన పది నియోజకవర్గాల్లో జనసేన ప్రభావం ఇలా ఉంది. ముమ్మిడివరంలో జనసేనకు 33,334 ఓట్లు, కాకినాడ అర్బన్ లో 30,188 ఓట్లు, కాకినాడ రూరల్ లో 40,001 ఓట్లు, తణుకులో 31,921 ఓట్లు, కొత్తపేట 35,833 ఓట్లు, ప్రత్తిపాడు (గుంటూరు జిల్లా)లో 26,721 ఓట్లు , విజయవాడ వెస్ట్ లో 22, 367 ఓట్లు, విజయవాడ సెంట్రల్ లో 29,333 ఓట్లు ( ఈసీటును సీపీఎంకు జనసేన ఇచ్చింది) , పెడనలో 25,733 ఓట్లు, మచిలీపట్నంలో 18,807 ఓట్లు జనసేన చీల్చింది. ఈ స్థితిలో ఈ సారి టీడీపీ, జనసేన ఈ నియోజకవర్గాల్లో జత కలవటంతో%ొా%ఉమ్మడి అభ్యర్థికి ఎలాంటి ఇబ్బంది ఉండదని రాజకీయ పరిశీలకుల అంచనా. కానీ, ప్రభుత్వ వ్యతిరేకత ఇక్కడ పని చేయకపోయినా%ొా% ఓట్ల బదిలీ జరగకపోయినా.. వైసీపీ ఎగిరి గంతులు వేయటం ఖాయం.

# హనుమ విహారికి రాజకీయ పార్టీల అండ



అమరావతి, క్రికెటర్ హనుమ విహారికి రాజకీయ పార్టీలన్నీ అండగా నిలిచాయి. రాజకీయాలకు తన ఆటను దూరం చేసుకోవద్దని సూచించాయి. అలాగే అధికార పార్టీ తీరుపై నేతల ఆగ్రహం వ్యక్తం చేశాయి. వైకాపా తీరును ఎండగట్టిన బాబు,షర్మిల, పవన్ కళ్యాణ్ ..ష్ట్రంలో వైసీపీ రాజకీయ కక్షలకు, ప్రతీకార రాజకీయాలకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ లొంగిపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇంతకన్నా దారుణం ఉండదని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. క్రికెటర్ హనుమవిహారి విషయంపై మంగళవారం ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రతిభావంతుడైన క్రికెటర్ హనుమ విహారి.. ఏపీ తరఫున ఎప్పటికీ ఆడబోనని ప్రకటించేలా వేధించారని ఆరోపించారు. హనుమవిహారి కి తాము అండగా ఉండి అతనికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. 'హనుమ విహారి ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఆట పట్ల అతనికున్న చిత్తశుద్ధిని వైసీపీ కుట్రా రాజకీయాలు నీరు గార్చలేవు. అన్యాయమైన చర్యలను ఏపీ ప్రజలు ప్రోత్సహించరని అన్నారు. క్రికెటర్ ఆనంద్ విహారీ వ్యవహారంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఇంతకంటే సిగ్గుచేటు విషయం ఇంకేమన్నా ఉంటుందా? అని ప్రభుత్వం తీరుపై ఫైర్ అయ్యారు. అన్నింటిలో నీచ రాజకీయాలు ఆడుతున్న వైసీపీ వాళ్ళు.. ఇప్పుడు క్రీడలను కూడా వదలడం లేదని విమర్శించారు. వైసీపీ నేతల దౌర్భాగ్య రాజకీయాలకు క్రీడలకు బలి చేయడ మేంటని నిలదీశారు. క్రీడలు, క్రీడాకారులపై అధికారమదాన్ని చూపుతున్నారని షర్మిల మండిపడ్డారు.రాష్ట్ర ప్రతిష్ఠను అన్నివిధాలుగా నాశనం చేసిన వైసీపీ నేతలు.. ఇంకా ఎంత లోతులకు దిగజార్చుతారో ఊహించలేమని షర్మిల వ్యాఖ్యానించారు. 'ఆడుదాం ఆంధ్ర' అంటూ రెండు నెలలు సినిమా స్టంట్స్ చేయించిన వైసీపీ నేతలు.. అసలు ఆడుతున్న ఆటలు ఇవేనా? అని ప్రశ్నించారు. ఆటగాళ్ల భవితను, ఆత్మవిశ్వాసాన్ని ఇలా నాశనం చేస్తారా? అని ఫైర్ అయ్యారు. ఇది ఆంధ్ర క్రికెట్ అసోసియేషనా లేకా అధ్వానపు క్రికెట్ అసోసియేషనా? అని నిలదీశారు. ఈ వ్యవహారంపై వెంటనే ప్రభుత్వం స్పందించాలని, నిష్పాక్షికమైన విచారణ జరిపించాలని షర్మిల డిమాండ్ చేశారు. క్రీడలు, క్రీడాకారుల విషయంలో వైసీపీ నేతల ఆగడాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారత క్రికెటర్, ఆంధ్ర రంజీ జట్టు మాజీ కెప్టెన్ హనుమ విహారికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంఘీభావం తెలియచేస్తూ పోస్ట్ చేశారు. భారత క్రికెటర్ కంటే వైసీపీ నాయకుడే ముఖ్యమా? అని ప్రశ్నించారు. భారత క్రికెట్ జట్టుకి 16 టెస్టు మ్యాచుల్లో ప్రాతినిధ్యం వహించి ఐదు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సాధించి... ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్టు లో కనబరిచిన అతని క్రీడా పటిమ మరువలేనిదని కొనియాడారు. ఆంధప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్‌గా, గత ఏడేళ్లలో ఆంధ్ర జట్టు అయిదు సార్లు నాకౌట్‌కు అర్హత సాధించడంలో సహాయపడిందన్నారు. విరిగిన చేతితో పాటు.. మోకాలి గాయంతో హనుమవిహారి ఆడారని, భారత్ జట్టు కోసం, మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ జట్టు కోసం తన క్రీడా శక్తినంతటినీ ధారపోశారన్నారు. ఈరోజు ఒక వైసీపీ కార్పొరేటర్ కారణంగానే.. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు విహారి తన కెప్టెన్సీకి రాజీనామా సమర్పించాల్సి వచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు – భారత క్రికెటర్, ఆంధప్రదేశ్ రంజీ టీమ్ కెప్టెన్ కంటే.. ఎటువంటి క్రికెట్ బ్యాక్‌గ్రౌండ్ లేని స్థానిక వైసీపీ రాజకీయ నాయకుడు చాలా విలువైన వ్యక్తిగా మారటం.. ఎంత అవమానమని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి గారూ! మన ఆంధ్రా క్రికెట్ టీమ్ కెప్టెన్‌ని రాష్ట్ర క్రికెట్ సంఘం దారుణంగా అవమానించినప్పుడు.. 'అడుదాం ఆంధ్రా' లాంటి కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి లాభమేంటి?.. ప్రియమైన హనుమ విహారి, మీరు రాష్ట్రానికి, దేశానికి ఛాంపియన్ ప్లేయర్.. మీ విశిష్ట సేవలతో... ఆంధ్రలోని చిన్న పిల్లల్లో స్ఫూర్తిని నింపి.. క్రీడాకారులను ఉత్తేజపరిచినందుకు మీకు ధన్యవాదాలు.. తెలుగువారిగా.. క్రికెట్‌ను అమితంగా ఇష్టపడే వ్యక్తులుగా.. మీకు జరిగిన అన్యాయానికి మన రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ మీ పట్ల చూపిన వివక్షత.. చూపిన తీరుకు మేము చింతిస్తున్నాము. మీకు భవిష్యత్తులో మంచి జరగాలని కోరుకుంటున్నాను. అలాగే.. ఆటగాళ్లను గౌరవించడం తెలిసిన స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌తో మీరు వచ్చే ఏడాది మళ్లీ ఆంధ్రా తరఫున ఆడతారని నేను విశ్వసిస్తున్నాను' అంటూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ)లో రాజకీయ పెత్తనం మరోసారి రచ్చకెక్కింది. రంజీ ట్రోఫీలో ఆంధ్ర జట్టు క్వార్టర్ ఫైనల్ చేరడంలో కీలకపాత్ర పోషించిన హనుమ విహారి ఏసీఏలో జరుగుతున్న రాజకీయాలను బహిర్గతం చేశాడు. ఈ ఏడాది రంజీ సీజన్ మధ్యలోనే తాను ఆంధ్ర జట్టుకు కెప్టెన్‌గా ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో వెల్లడించాడు. రాజకీయ నేతల జోక్యంతోనే కెప్టెన్సీ నుంచి తప్పుకొన్నానని సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ పెట్టాడు. జట్టుకు సంబంధించిన విషయంలో ఓ రాజకీయ నేత కుమారుడైన ఆటగాడితో గొడవ జరిగినందుకు ఏసీఏ పెద్దలు తనపై వేటు వేశారని ఆరోపించాడు. ఇది తనను ఎంతో వేదనకు గురి చేసిందనీ, భవిష్యత్‌లో ఆంధ్ర జట్టుకు ఆడేదే లేదంటూ ఆ పోస్ట్‌లో పేర్కొన్నాడు.

## ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి

హైదరాబాద్,కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంను ఉచితంగా అమలు చేయాలని, లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో హరీష్ రావు ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. అధికారంలోకి రాగానే, ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పి.. ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమైంది. నో ఎల్ఆర్ఎస్ – నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి.. ఇప్పుడు

# ఎంపీ అభ్యర్థిగా కుసుమకుమార్ !

హైదరాబాద్,తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హల్ చల్ చేసింది. అలాగే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గాలి బలంగా వీచేందుకు ఆ పార్టీ అధిష్టానం సీరియస్‌గా కసరత్తు చేస్తోంది. ఆ కావాలనే లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ఇప్పటికే ఆ పార్టీ అధిష్టానం చేపట్టింది. అందులోభాగంగా ఖమ్మం లోక్‌సభ అభ్యర్థిగా జెట్టి కుసుమ కుమార్ పేరు కనిపిస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో లోక్‌సభ సీట్లకు కాంగ్రెస్‌లో ఎంత డిమాండ్ ఉన్నా.. వాటిలో ఖమ్మం లోక్‌సభ స్థానం సెపరేట్. అది చాలా హాట్ సీట్ అన్న సంగతి తెలిసిందే. ఈ స్థానం కోసం కీలక నేతలు ఎవరికి వారు పోటీ పడి మరీ తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన భార్య నందిని ఇక్కడ నుంచి ఎంపీగా బరిలో దింపేందుకు హస్తిన స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. తన సోదరుడు ప్రసాద్ రెడ్డికి ఇదే ఎంపీ టికెట్ ఇప్పించి.. గెలిపించుకోనేందుకు తనదైన శైలిలో చక్రం తిప్పినట్లు సమాచారం. అదే జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు జెట్టి కుసుమ కుమార్ పేరును పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఎందుకుంటే... ఒక కుటుంబానికి ఒకే పదవి అనే ఓ చర్చ పార్టీలో సీరియస్‌గా నడుస్తోండగా.. ఇప్పటికే ఖమ్మం జిల్లాకు చెందిన మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు.. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మంత్రులుగా కొనసాగుతున్నారు. అదీకాక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ఖమ్మం జిల్లాలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలో తమకు అనుకూలురుకే టికెట్ కేటాయించేందుకు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్కతోపాటు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అధిష్టానం వద్ద చక్రం తిప్పారని.. దీంతో ఈసారి ఖమ్మం ఎంపీ టికెట్ మరోకరికి కేటాయించాలని.. అందులోభాగంగా జెట్టి కుసుమ కుమార్ పేరును పార్టీ అధిష్టానం ఎంపిక చేసినట్లు సమాచారం. ఇక జెట్టి కుసుమ కుమార్ గత 38 ఏళ్లుగా ఆయన కాంగ్రెస్ పార్టీనే అంటిపెట్టుకొని ఉ ండడమే కాదు.. పార్టీలో వివిధ స్థాయిలో కీలకంగా పని చేశారు. ఇంకా చెప్పాలంటే.. పార్టీ ఒకానొక సమయంలో తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో కూడా కాంగ్రెస్ ను వీడకుండా ఆ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా కృషి చేశారు. అలాగే ఖమ్మం లోక్‌సభ పరిధిలోని 7 స్థానాల్లో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురవేయడంలో జెట్టి కుసుమ కుమార్ హస్తం ఉందని ఆ పార్టీ అధిష్టానం భావిస్తోంది. అందుకే ఆయనకు ఖమ్మం లో సభ స్థానంలో పోటీకి దింపాలని నిర్ణయించిందని పార్టీ వర్గాల్లో చర్చ. అదీకాక.. ఖమ్మం జిల్లాకు చెందిన జెట్టి కుసుమ కుమార్‌ది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల నివాసానికి నేరుగా వెళ్లి.. వారిని కలిసి మాట్లాడగల చొరవ ఆయన సొంతం. ఇక గతంలో ఇదే ఖమ్మం ఎంపీగా గెలిచిన రేణుకా చౌదరి, నామా నాగేశ్వరరావుల సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ కుమార్ బరిలోకి దిగితే.. ఆయన విజయం నల్లేరు మీద నడకే అవుతుందని ఇప్పటికే జిల్లా కాంగ్రెస్ లో ఓ చర్చ ఊపందుకుంది. ఇంకోవైపు పార్టీలో ఖమ్మం ఎంపీ సీటుకు తీవ్ర డిమాండ్ ఉన్న నేపథ్యంలో నిన్న మొన్నటి వరకు రేణుకా చౌదరికే ఆ టికెట్ కేటాయిస్తారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వాడి వేడిగా నడిచింది. అయితే పార్టీ అధిష్టానం ఆమెను రాజ్యసభకు పంపడంతో లైన్ క్లియర్ అయిందంటూ అటు మల్లు భట్టి విక్రమార్క, ఇటు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబరాలు చేసుకొంటూ. ఎవరికి వారు.. తమకే ఖమ్మం ఎంపీ టికెట్ అంటూ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పార్టీ అధిష్టానం మాత్రం జెట్టి కుసుమ కుమార్ వైపు మొగ్గు చూపినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# 5 శాతం పడిపోయిన పేదరికం

న్యూఢిల్లీ : గృహ వినియోగ వ్యయంపై వినియోగానికి సంబంధించిన గణాంకాల శాఖ విడుదల చేసిన తాజా సర్వే ప్రకారం, గ్రామీణ ప్రాంత పటిష్టంగా కొనసాగుతోందని, పట్టణ ప్రాంత వినియోగ వ్యయంతో అంతరం తగ్గుతుందని, దేశంలో పేదరికం స్థాయి బాగా తగ్గిందని ఈ నివేదికలు సూచిస్తున్నాయని నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం గుర్తించింది. 'ఈ డేటా ప్రాతిపదికగా దేశంలో పేదరికం స్థాయి 5 దగ్గరగా లేక ఇంకా తక్కువగా ఉండవచ్చు' అని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ డేటా ప్రకారం గ్రామీణ ప్రాంతంలో దాదాపు అదృశ్యమైందని భావించవచ్చునని ఆయన అన్నారు. రీటైల్ ద్రవ్యోల్బణం సూచిలో ఆహారం, తృణ ధా న్యాల వాటా తక్కువగా ఉన్నందున ఆర్‌బిఐ నిర్దేశించే వడ్డీ రేటుపై ఈ ప్రభావం ఉండవచ్చునని ఆయన అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై అనుమానాలను ఈ డేటా తోసిపుచ్చిందని ఆయన చెప్పారు. గృహ వినియోగ వ్యయంపై తాజా డేటా గ్రామీణ, పట్టణ ప్రాంత వినియోగంలో గణనీయ మార్పులను సూచించింది. ఆహార, తృణ ధా న్యాల వాటా తగ్గింది.ఫ్రిజ్, టెలివిజన్, బెవరేజ్‌లు, ప్రాసెస్ చేసిన ఆహారం, వైద్య సేవలు, రవాణా వంటి ఆహారేతర వస్తులపై ఇదే కాలంలో ఖర్చు పెరగడం, తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాలు వంటి ఆహార పదార్థాలపై ఖర్చు మందగించింది. ప్రస్తుత ధరల ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో నెలవారీ తలసరి వినియోగ వ్యయం 2011–12లో రూ. 1430 నుంచి 2022–23లో రూ. 3773కు అంటే 164 శాతం మేర పెరిగింది. పట్టణ కేంద్రాలలో 2011ь–12లోని రూ. 2630 నుంచి 2022–23లోని రూ. 6459కి అంటే 146 శాతం మేర పెరిగింది. గ్రామీణ ప్రాంతాలలో నెలవారీ వినియోగ వ్యయంలో ఆహారం వాటా 2011–12లో 53 శాతం నుంచి 2022–23లో ని 46.4 శాతం పడిపోయింది. పట్టణ కేంద్రాలలో అదే సరళి కానవచ్చింది. అక్కడ ఆహారంపై వ్యయం 2011ь–12లో 43 శాతం నుంచి 2022–23లో 39.2 శాతం తగ్గింది. అయితే, ఆహారేతర వ్య యం 2011ь–12లో 57.4 శాతం నుంచి 2022–23లో 60.8 శాతంపెరిగిందని సర్వేలో తేలింది. 'ఆహారంలో బెవరేజ్‌లు, ప్రాసెస్ చేసిన ఆహారం, పాలు, పండ్లపై ఖర్చు పెరుగుతోంది. మరింత వైవిధ్యమైన, సమతూకమైన వినియోగానికి ఇది సూచిక' అని నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. తృణధాన్యాలు, ఆహారం వాటా త గ్గుదల కారణంగా రీటైల్‌లోబ్యాణాన్ని లెక్కించే వినిమయ ధ రల సూచి (సిపిఐ)ని తిరిగి రూపొందించడానికి తాజా డేటా దారి తీస్తుందని ఆయన ద్రవ్య సూచించారు.బహుశా లోగడ సంవత్సరాలలో తక్కువగా ఉండవచ్చు.. అంటే ద్రవ్యోల్బణం న్ని మరీ ఎక్కువగా ఉంటుందన్న మా ట. ఆహారం వాటా ఎ క్కువగా ఉంటున్నందున అది బహు శా తక్కువగా ఉండవ చ్చు' అని సుబ్రహ్మణ్యం అన్నారు. ఆర్బిఐ ద్రవ్య విధానంపై దీని ప్రభావం ఉండవచ్చునని ఆయన సూచించారు. నెలవారీ తలసరి వ్యయం పట్టణ ప్రాంతాలలో రూ. 1407 గాను, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 972 గాను దారిద్ర్య రేఖగా ఆర్‌బిఐ మాజీ గవర్నర్ సి. రంగరాజన్ 2014లో అం చనా వేశారు. జనాభాలో 5, 10 శాతం వరకు సగటు నెలవారి వినియోగ వ్యయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1864 అని, పట్టణాల్లో రూ. 2695 అని తాజా డేటా సూచించింది.

## ఓటుకు ఆధార్ తప్పనిసరి కాదు.. క్లారిటీ..

హైదరాబాద్,ఓటర్ నమోదుకు ఆధార్ తప్పనిసరి కాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఆధార్ కార్డు లేకపోతే ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించకోకుండా ఆపబోమని తృణమూల్ కాంగ్రెస్ బృందానికి స్పష్టం చేసింది. ఓటరు గుర్తింపు కార్డు, లేదా ఏ ఇతర చెల్లుబాటు అయ్యే వ్యక్తిగత గుర్తింపు కార్డులతో ఓటు వేసేందుకు అనిమతిస్తామని హామీ ఇచ్చింది.పశ్చిమ బెంగాల్ ప్రజలు వేల సంఖ్యలో ఆధార్ కార్డులను డియాక్టివేట్ చేస్తున్నారని తృణమూల్

# జగన్ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ




అమరావతి, ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది.రాజధాని రైతులకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట లభించింది. వారికిచ్చిన ప్లాట్లను రద్దు చేస్తూ జారీ చేసిన నోటీసులను న్యాయస్థానం కొట్టివేసింది. భూసేకరణ పక్రియలో సేకరించిన భూముల్లో ఇచ్చిన ప్లాట్స్‌ను రద్దు చేస్తూ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను ధర్మాసనం కొట్టివేసింది. రైతులకు ఇచ్చిన ప్లాట్స్‌ను రద్దు చేస్తూ ఇచ్చిన నోటీసులను కూడా హైకోర్ట్ ధర్మాసనం కొట్టేసింది. కమిషనర్, డిప్యూటీ తహశీల్దార్ ఇచ్చిన నోటీస్‌లు చెల్లవని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్లాట్లను రద్దు చేస్తూ తమకు ఇచ్చిన నోటీసులను హైకోర్ట్‌లో రైతులు సవాల్ చేశారు. ఈరోజు విచారణకు రాగా... రైతుల తరపున న్యాయవాదులు కారుమంచి ఇంద్రనీల్ బాబు, ఆదినారాయణ రావు వాదనలు వినిపించారు. వీరి వాదనలను ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. మొత్తం 862 ప్లాట్లు రద్దు చేస్తూ సీఆర్‌డీఏ నోటీస్‌లు జారీ చేసింది. ఈ నిర్ణయం సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధమని న్యాయవాదులు వాదనలు వినిపించారు. చట్టంలో మార్పులు తెచ్చామని ప్రభుత్వం చెప్పింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం రద్దు నిర్ణయాన్ని హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. భూసేకరణ కింద రైతులకు గతంలో సీఆర్‌డీఏ ఈ ప్లాట్లు ఇచ్చింది. వీటిని రద్దు చేస్తూ 862 మందికి అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్లాట్ల రద్దు.. సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని నోటీసులను సవాల్ చేస్తూ పలువురు రైతులు హైకోర్టుకు వెళ్లారు. అయితే, చట్టంలో మార్పులు చేశామని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది.

# ఎపిలో బిజెపికి పెరిగిన ఓటుబ్యాంక్



విశాఖపట్నం,ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందని.. భవిష్యత్తులో ఏపీలో కూడా అధికారంలోకి వస్తామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మంగళవారం నాడు 'భారత్ రైజింగ్ అలైట్ మీట్' పేరుతో బీజేపీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ... గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పూర్తిస్థాయిలో నెరవేర్చారని చెప్పారు. 370 యాక్ట్, ట్రిపుల్ తలాక్‌లను రద్దు చేయగలిగామని అన్నారు. ఉమ్మడి పౌరసత్వాన్ని త్వరలో తీసుకువస్తామని తెలిపారు. భారత్ బలహీనమైన దేశం కాదని.. ఒక బలమైన దేశమని చెప్పారు. 2027 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారవు తుందని అన్నారు. 2047 నాటికి బలమైన ఆర్థిక శక్తిగా ప్రపంచంలో ఎదుగుతామని వివరించారు. బీజేపీ మతతత్వం పార్టీ కాదని లౌకిక పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ అస్థిత్వానికి, అవినీతికి అమ్మ లాంటిదని ఆరోపించారు. డిజిటల్ ఎకానమీలో భారతదేశం మొదటి స్థానంలో ఉందని అన్నారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో బీజేపీకు ఓటు బ్యాంకు ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల సన్నహాల నేపథ్యంలో భారత్ రైజింగ్ అలైట్ మీట్ పేరుతో బీజేపీ సమావేశాలు నిర్వహిస్తోంది. జిల్లాలో జరిగిన సమావేశంలో పురందేశ్వరి మాట్లాడుతూ.. బీజేపీ రాజకీయ పార్టీ ఇతర రాజకీయ పార్టీల కన్నా భిన్నమన్నారు. అధికారాన్ని సేవ భావం కోసం వినియోగిస్తున్నామన్నారు. వికసిత్ భారత్ 2040 ఆవిష్కరించాలని చూస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కుటుంబ పార్టీలు ఎక్కువయ్యాయని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్, ప్రైవేటు పరం చేయడం కన్నా దాన్ని ఏ విధంగా లాభాల్లో తీసుకు రావాలో ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైల్వే జోన్‌కు భూమి కేటాయించకుండా కేంద్ర అధినాయకత్వంపై నిందలు వెయ్యడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఏపీని అగ్రగామిగా నిలబెట్టేందుకు బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ప్రజల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో కూడా బీజేపీని ఆశీర్వదిస్తే మంచి నిర్ణయాలు వస్తాయన్నారు. ఆంధ్రాలో ఒకసారి కేంద్రంలో మరోసారి అనేది బీజేపీ నినాదమని పురందేశ్వరి పేర్కొన్నారు.

# మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం



హైదరాబాద్,కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు మరో గ్యారెంటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మాటిస్తే కాంగ్రెస్ వెనకడుగు వేయబోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక సోనియాగాంధీ మాటిస్తే అది శిలాశాసనమని చెప్పారు. సెక్రటేరియట్‌లో 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నా మన్నారు. చేవెళ్లలో లక్షమంది మహిళల ముందు రెండు గ్యారంటీలను ప్రారంభించాలను కున్నాం కానీ ..మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ వల్ల చేవెళ్లలో ప్రారంభించలేక పోయామని సిఎం అన్నారు. అందుకే సెక్రటేరియట్ లో రెండు గ్యారంటీలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. పేదలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ దేనన్నారు. ఆనాడు దీపం పథకం కింద మహిళలకు రూ. 400 లకే కాంగ్రెస్ గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. బీజేపీ వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 లకు పెరిగింది.. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు. తాము ఇచ్చిన హామీలను నమ్మే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారు..ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. సోనియా మాటిస్తే తెలంగాణలో తప్పకుండా చేస్తామన్నారు. ఆర్థికంగా నియంత్రణ పాటిస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. నూటికి నూరుశాతం గ్యారంటీలు అమలు చేస్తాం.. ఎవరెన్ని ఎలాంటి దుష్ప్రచారాలు చేసినా నమ్మొద్దని సూచించారు. దేశంలో తెలంగాణ నమూనా తీసుకొస్తామని తెలిపారు. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పించాలని ఆనాటి యూపీఏ ప్రభుత్వం భావించి.. రూ.1,500కే దేశంలోని పేదలందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను కేంద్రంలోని భాజపా రూ.1,200కి పెంచింది. పేదలకు గ్యాస్ సిలిండర్ భారం తగ్గించాలని రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ పాటిస్తూ.. ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతుంది' అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమన్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ రోజూ దష్ప్రచారం చేస్తోందన్నారు. 200 యూనిట్లు వాడే వారికి మార్చిలోపు జిరో కరెంట్ బిల్లు వస్తుందని చెప్పారు భట్టి. పథకాల అమలులో ఎలాంటి ఆంక్షలు విధించడం లేదన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అర్హులు మిగిలి ఉంటే మండలాఫీసుల్లో అప్లై చేసుకోవాలి..ఇది నిరంతర పక్రియ అని భట్టి విక్రమార్క చెప్పారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బడుగుబలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా హామీల అమలులో వెనకడుగు వేయబోమని తెలిపారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఈరోజు శుభపరిణామం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రెండు గ్యారంటీలు మహిళలు మర్చిపోలేని అద్భుత పథకాలన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధర ఎంతున్న రూ.500లకే ఇస్తామన్నారు. 40 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. అర్హులు ఎవరైనా ఉంటే బాధపడొద్దని..ఆరు గ్యారంటీల్లో త్వరలోనే మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు.

# తెలంగాణలో ఎండిపోతున్న పంటలు కాపాడాలి




నల్లగొండ,గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలోనే ఆల్‌టైమ్ అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని.. ప్రస్తుతం దురదృష్టవశాత్తు వర్షాలు లేవని.. తీవ్ర వర్షాభావ పరిస్థితులు వచ్చాయని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నల్గొండలోని నివాసంలో ఆయన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ కింద, ఏఎంఆర్‌పీ, ఆయకట్టు కింద క్రాఫ్ హాలీడేలు ప్రకటించారని.. కొందరు అన్నదాతలు బోర్లు, బావుల కింద పంటలు సాగు చేస్తున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటాయని.. బావులు ఎండిపోయాయన్నారు. పొట్ట దశలో ఉన్న పంటలు అన్ని ఎండిపోతున్నాయన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. తెలంగాణ కాంగ్రెస్ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే 15 టీఎంసీలు నీటిని తరలించి.. ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్ణాటకతో మాట్లాడాలని.. పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మార్చి తర్వాత తెలంగాణలో మంచినీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ‹రాజకీయ పార్టీలు ప్రజల బాధలను ముందుగానే అర్థం చేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నడుం బిగించి వెంటనే సాగు నీటిని విడుదల చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులుగా ఎవరిని నిలబెట్టినా సహకారం అందిస్తానన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనని.. సమన్వయంతోనే పని చేస్తేనే ఫలితాలు వస్తాయన్నారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను పార్టీ నిర్ణయిస్తుందని.. ఎవరు గెలిచే అవకాశం ఉంటే వారికే టికెట్లు ఇస్తారన్నారు.

# సబ్సిడీ గ్యాస్ సగం మందికే.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొంటేనే

హైదరాబాద్, మహాలక్ష్మి పథకంలో భాగంగా తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారందరికీ రూ.500లకే వంటగ్యాస్ నిర్వహణ ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తీరా అమలు సమయంలో అనేక శరతులు విధిస్తోంది. ఈ పథకంలో లబ్ధి పొందేందుకు మూడు ప్రధాన షరతులు విధించింది. ఈ మేరకు పథకం అమలు విధి విధానాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ప్రకటనలోనూ పలు ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు.

40 లక్షల మందికే సబ్సిడీ గ్యాస్

రూ.50లకే గ్యాస్ ప్రస్తుత ప్రభుత్వం 40 లక్షల మంది వినియోగదారులకు పంపిణీ చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. మంత్రులు తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారందరికీ ఈ నియామకం జరిగింది. ఇప్పుడు ఆ సంఖ్యను 40 లక్షలకే పరిమితం చేయడంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 90 లక్షల తెల్ల రేషన్‌కార్డులున్నాయి. 1.24 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. తెల్ల కార్డుతోపాటు గ్యాస్ రేషన్ ఉన్నవారి వివరాలను ఇటీవల పౌరసరఫరాల సంస్థ లెక్కతీసింది. ఈ రెండు ఉన్నవారు సుమారు 65 లక్షల మంది ఉంటారని అంచనా వేసింది. ప్రభుత్వం 40 లక్షల మందికి మాత్రమే సబ్సిడీ గ్యాస్ ఇచ్చి చేతులు దులిపేసుకునే ప్రయత్నం చేస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిగిలిన 25 లక్షల మంది పరిస్థితి ఏంటనేదానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం ఈ 40 లక్షల మంది అర్హులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేసింది? 25 లక్షల మందిని ఎందుకు ఎంపిక చేయలేదనేదానిపైనా స్పష్టత కరువైంది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ మాత్రం ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హుల జాబితాలో పేరులేనివారు ఎమ్మార్వో వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మొత్తం డబ్బులు చెల్లించాల్సిందే

సబ్సిడీ గ్యాస్ పథకంలో భాగంగా గ్యాస్ బుక్ చేసుకునే వినియోగదారులు ముందుగా మొత్తం డబ్బును కంపెనీలకు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత సబ్సిడీ సొమ్ము ప్రభుత్వం గ్యాస్ కంపెనీలకు అందజేస్తే.. అవి పంపిణీకి డీబీటీ ద్వారా వారి బ్యాంకు ఖాతాలో జమ చేసింది. అంటే ఈ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా గ్యాస్ బుక్ చేసుకునే వినియోగదారులు రూ.955 చెల్లించాల్సిందే. ఆ తర్వాత సబ్సిడీ రూ.45 ఖాతాలో జమవుతుంది. అయితే ఈ డబ్బు ఎప్పుడు జమవుతుందనే దానిపై కూడా స్పష్టత లేదు.




ప్రభుత్వం విధించిన శరతులు

–సబ్సిడీ గ్యాస్ పొందాలంటే దరఖాస్తుదారు ఇటీవల నిర్వహించిన ప్రజా పాలనలో సబ్సిడీ గ్యాస్ పథకానికి కచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలి.
–దరఖాస్తుదారులకు కచ్చితంగా తెల్ల రేషన్‌కార్డు ఉండాలి.
–దరఖాస్తుదారుని పేరుపై యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ ఉండాలి.
–ఈ పథకంలో ఇచ్చే సిలిండర్ల సంఖ్యపై పరిమితి ఉంటుంది. గత మూడేండ్లుగా సదరు వ్యక్తి వినియోగించిన (బుక్ చేసిన) గ్యాస్ సిలిండర్ల సంఖ్య సగటును లెక్కించి దాని ఆధారంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఇస్తారు.

ప్రజల సందేహాలు

–గ్యాస్ కనెక్షన్ కేవలం మహిళల పేరుపై ఉంటేనే ఈ పథకం వర్తిస్తుందా? లేక మగవాళ్ల పేర్లపై ఉన్నా వర్తిస్తుందా?
– సొంత గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తు చేసినవారికి హైదరాబాద్‌లో గ్యాస్ కనెక్షన్ ఉంటే వారికి ఈ పథకం వర్తిస్తుందా? వర్తించదా?
–సబ్సిడీ సిలిండర్ల కేటాయింపునకు మూడేండ్ల వినియోగ సగటును తీసుకుంటున్నారు. అలాంటప్పుడు కొత్తగా గ్యాస్ కనెక్షన్ తీసుకున్నవారికి ఈ పథకం వర్తిస్తుందా? లేదా?
– తెల్ల రేషన్‌కార్డు వాస్తవంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేయకపోతే ఈ పథకం వర్తించదా?
– ప్రస్తుతం కేంద్రం ఇస్తున్న రూ.40 సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలో కలుపుతుందా? లేదా?

# ఖాతాదారులపై ఛార్జీల దాడి..మొండి బకాయిలపై నిర్లక్ష్యం



ముంబయి,దేశంలో బ్యాంకులకు రుణాలు ఎగవేసిన వారి విషయంలో ఎలాంటి చర్యలు కానరావడం లేదు. కొందరు దేశం విడిచి పారిపోయారు. వారు ఇప్పట్లో తిరిగి వస్తారని కానీ, ఎగవేసిన రుణాలను చెల్లిస్తారన్న ఆశలు మాత్రం కానరావడం లేదు. గత పదేళ్లుగా ఇది చూస్తూనే ఉన్నాం. నల్లధనం తీసుకురా లేదు. ఎగవేతదారులను పట్టి తేలేక పోయాం. ఇకపోతే కాలక్రమేణా బ్యాంకులు సామాన్యలకు దూరం అవుతున్నాయి. రకరకాల ఛార్జీలతో ఖాతాదారులను వేధిస్తున్నారు. ఎటిఎం మొదలు ఎలాంటి పనికైనా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముఖగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించక పోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. కొత్త నిధులు లభిస్తేనే రుణాల మంజూరులో వృద్ధికి దోహదం చేయనుంది. బ్యాంకుల తీరు కారణంగా బ్యాంకుల్లో డబ్బు దాచుకునేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఖాతాదారులకు అండగా ఉండాల్సిన బ్యాంకులు పనితీరు రానురాను వారినుంచి ముక్కుపిండి ఏ రూపంలో డబ్బులు వసూలు చేయాలో అన్న రీతిలో ఉంటున్నాయి.ఇకపోతే మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. పెద్దనోట్ల రద్దు తరవాత ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండిబకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించిన ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండిబకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాభై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. 2017 మార్చి 31 నాటికి బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ చీఫ్ వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు.

# బిజెపి నేత ప్రభాకర్‌కు షాక్

హైదరాబాద్,బీజేపీ నేత ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ షాక్ ఇచ్చారు. ప్రభాకర్‌కు ఆమె లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల ఎన్‌వీఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ నేతల నుంచి బెంజ్‌కారు లబ్ది పొందినట్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఆరోపణలపై రెండురోజుల్లో ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రూ.10కోట్లకు పరువు నష్టం దావా చేయనున్నట్లు దీపాదాస్ మున్షీ హెచ్చరించారు. తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న మాణిక్‌రావు ఠాక్రే స్థానంలో దీపాదాస్ మున్షీని డిసెంబర్‌లో కాంగ్రెస్ నాయకత్వం నియమించింది. అయితే, త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఎంపీ టికెట్ ఆశావాహుల్లో ఒకరు దీపాదాస్ మున్షీకి బెంజ్ కార్‌ను బహూకరించినట్లు ఆరోపించారు. దీపాదాస్‌కు బెంజ్ కారు కొనివ్వడంపై తనవద్ద పక్కా సాక్ష్యాధారాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎంపీ టికెట్ కోసం ఆమె ఎవరు కారును గిఫ్ట్‌గా ఇచ్చారన్నది మాత్రం ఆయన వెల్లడించలేదు. దీపాదాస్ మున్షీపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని ఆయన ఇప్పటికే స్పష్టం చేశారు. దీపాదాస్ మున్షీ, ఆమెకు గిఫ్ట్ ఇచ్చిన నేతలు స్పందిస్తేనే తాను సమాధానం చెబుతానని, ఆధారాలు చూపిస్తానన్నారు. ఈ క్రమంలోనే తనపై చేసిన ఆరోపణలపై దీపాదాస్ మున్షీ బీజేపీ నేతకు లీగల్ నోటీసులు పంపారు.

# సామాన్య మహిళలా అక్షతా మూర్తి

లండన్,ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుటుంబం బెంగళూరు వీధుల్లో పర్యటించింది. ఆయన తన సతీమణి సుధామూర్తి, కుమార్తె, యూకే ప్రథమ మహిళ అక్షతా మూర్తి, మనవరాళ్లతో కలిసి రాఘవేంద్ర మఠ్‌కు వెళ్లారు. సామాన్య ప్రజల వలే రోడ్డుపై దుకాణాల వెంట తిరుగుతూ మార్కెట్లోకి కొత్తగా వచ్చిన పుస్తకాలను పరిశీలించారు.

ఆ సమయంలో వారి దగ్గర్లో ఎలాంటి భద్రతా లేకపోవడం గమనార్హం. ఇప్పుడు దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. బ్రిటన్ ప్రధాని రుషి సునాక్ భార్య అక్షతా మూర్తి అన్న సంగతి తెలిసందే. ఆమె కూడా సామాన్యురాలిలా తిరుగాడారు. ఈ వీడియో సరిగ్గా ఎప్పుడు తీశారో స్పష్టత లేనప్పటికీ.. వారి నిరాడంబరతకు మరోసారి ప్రశంసలు కురుస్తున్నాయి. ఇటీవల ఇలాంటి దృశ్యమే ఒకటి వెలుగులోకి వచ్చింది. బెంగళూరులోని ఒక పాపులర్ ప్లేస్‌లో ఐస్‌క్రీమ్‌ను ఆస్వాదిస్తూ ఈ తండ్రీకుమార్తె కనిపించారు. నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారు. అలాగే ఇటీవల అక్షత ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'యాన్ అన్‌కామన్ లవ్: ది ఎర్లీ లైఫ్ ఆఫ్ సుధా అండ్ నారాయణ మూర్తి' పేరిట చిత్రా బెనర్జీ అనే రచయిత ఆ పుస్తకాన్ని రచించారు. గత ఏడాది జరిగిన జీ20 శిఖరాగ్రసదస్సులో భాగంగా తన భర్త, యూకే పీఎం రిషి సునాక్‌తో కలిసి అక్షత మనదేశంలో పర్యటించిన సంగతి తెలిసిందే.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com